వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 150 విశాఖపట్నం, 24 మార్చి 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## జి20 జన్ భాగీదారి కార్యక్రమాల వర్క్ షాప్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జి20 ఇండియా ప్రెసిడెన్సీలో రెండవ జి20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ సమావేశం 2023 మార్చి 28 మరియు 29 తేదీల్లో విశాఖపట్నంలో జరుగబోతున్నందున 2వ ఐడబ్ల్యూజి సమావేశం చుట్టూ జరిగే జన్ భాగీదరి కార్యక్రమాలలో భాగంగా, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ (డీఈఏ), హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ మరియు ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్, సంయుక్తంగా నగరాలు ప్రైవేట్ ఫైనాన్స్ ను ఎలా ఉపయోగించుకోవచ్చనే దానిపై మార్చి 23వ తేదీన (గురువారం) ఆఖరి రోజు ప్రాంతీయ వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగినదని, ఇటువంటి కార్యక్రమాలు జి20 సదస్సునకు ముందస్తుగా నిర్వహిండం చాలా అవసరమని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ సోలమన్ ఆరోఖ్యరాజ్ తెలిపారు.

ఈ ఆఖరి రోజు జరిగిన వర్క్ షాప్ నందు నగరాలకు క్రెడిట్ అసెస్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్, రెండు రాష్ట్రాలు/నగరాల నుండి వారి క్యాపెక్స్ ప్రోగ్రామ్‌లు, చొరవలు మరియు వాణిజ్య ఫైనాన్సింగ్‌ను సమీకరించడంలో సవాళ్లపై ప్రదర్శనలు మరియు నగరాల కోసం ముందుకు వెళ్లే మార్గాలకు సంబంధించిన మూడు క్లిష్టమైన సెషన్‌లు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా క్రెడిట్ అసెస్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ సిటీస్-ప్యానల్ చర్చలపై ఎస్.బి.ఐ. ప్రాజెక్ట్ ఫైనాన్సు అండ్ స్ట్రక్చరింగ్ స్ట్రాటిజిక్ బిజినెస్ యూనిట్, చీఫ్ జనరల్ మేనేజర్ అశోక్ శర్మ, క్రిజిల్ రేటింగ్స్ ప్రెసిడెంట్ అండ్ చీఫ్ రేటింగ్స్ ఆఫీసర్ సుబోధ్ రాయ్, ఎస్.బి.ఐ. కాప్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రామమూర్తి అయ్యర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలను తెలిపారు.

అనంతరం సిటీస్ పర్స్పెక్టివ్ ఆన్ వేస్ట్, వాటర్ రీసైక్లింగ్ అండ్ రీయూస్ ప్రాజెక్ట్, క్యాపెక్స్ ప్రోగ్రామ్‌లు, చొరవలు మరియు వాణిజ్య ఫైనాన్సింగ్‌ను సమీకరించడంలో సవాళ్లపై ప్రదర్శనలు మరియు నగరాల కోసం ముందుకు వెళ్లే మార్గాలకు సంబంధించిన మూడు క్లిష్టమైన సెషన్‌ల పై ముందుగా జి.వి.ఎం.సి. చేపట్టిన విశాఖపట్నం సీవరేజే అండ్ రీసైక్లేడ్ వాటర్ ప్రాజెక్ట్ లో ఎ గ్రీన్ ఇనిషియేటివ్ అండ్ మైల్ స్టోన్ ప్రాజెక్ట్ పై వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా జి.వి.ఎం.సి. కమీషనర్ పి.రాజాబాబు వివరించారు. జి.హెచ్.ఎం.సి. ప్రైవేటు ఫైనాన్సింగ్ ఇన్ డెవలప్మెంట్ అఫ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ పై చేపట్టిన అంశాలను గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ శ్రీ విజయ కుమార్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ అంశాలపై ఇంటర్నేషనల్ ఫైనాన్సు కార్పొరేషన్ సి.ఎం.ఎ, సి.ఐ.ఐ. శ్రీ కల్వకొండ విజయ శేఖర్ చర్చలు జరిపారు.

అనంతరం నగరాలు నిధులను ఎలా పొందవచ్చు మరియు ప్రపంచ పూర్వాపరాలతో సహా సలహాలు, మద్దతులకు సంబంధించిన విషయాలపై, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ సోలమన్ ఆరోఖ్యరాజ్, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ అప్ స్ట్రీమ్ మేనేజర్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ విక్టోరియా డెల్మన్, జాసన్ పెల్మార్ చర్చలు జరిపారు.

ఈ ఆఖరి రోజు వర్క్ షాప్ నందు కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, గోవా, ఛత్తీస్‌గఢ్ మరియు ఒడిశా మరియు రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు అంటే లక్షద్వీప్ మరియు పుదుచ్చేరి నుండి పురపాలక కమిషనర్లు, మేయర్లు మరియు అర్బన్ స్టేట్ డిపార్ట్ మెంట్ల ప్రతినిధులతో సహా 70 మంది పాల్గొన్నారు.

## పోలవరం అంటే వైఎస్ఆర్.. పూర్తి చేసేది నేనే



**అమరావతి:** ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు చంద్రబాబు నోటివెంట పోలవరం పేరు ఒక్కసారైన రాలేదని, ప్రాజెక్టు కోసం ఆయన చేసింది ఏమీ లేదని, అసలు పోలవరం అనే పేరు పలికే అర్హత బాబుకు లేదని స్పష్టం చేశారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా.. గురువారం పోలవరంపై చర్చ జరిగింది.

పోలవరంపై ఎల్లో మీడియాలో కథనాలు చూశాను. అవన్నీ అసత్య కథనాలు. పోలవరం పనులు చంద్ర బాబే చేశారంటూ అభూత కల్పనలతో ఎల్లో మీడియా వార్తలు రాసింది. గోబెల్స్ ప్రచారం చేయడంలో బాబు సిద్ధహస్తుడు. అసలు పోలవరం అనే పదాన్ని పలికే అర్హత బాబుకు ఉందా? అని సీఎం జగన్ అసెంబ్లీ సాక్షిగా నిలదీశారు.

సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు ఏం చేశారు?. 1995 నుంచి 2014 వరకు చంద్రబాబు నోటి వెంట పోలవరం అనే పేరు ఒక్కసారైనా రాలేదు. పైగా టీడీపీ హయాంలో పోలవరం నిధులను యథేచ్ఛగా దోచేశారు. టీడీపీ హయాంలో ఎక్కువగా డబ్బు వచ్చే పనులను ముందు చేశారు. తక్కువ డబ్బులు వచ్చే పనుల్ని తర్వాత చేపట్టారు. స్పిల్ వే పనుల్ని అసంపూర్ణంగా పునాదుల స్థాయిలోనే వదిలేసి.. కాఫర్ డ్యాం పనుల్ని మొదలుపెట్టారు. కాఫర్ డ్యామ్‌లో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. అప్రోచ్ చానల్ పనులు కూడా జరగలేదు. అసలు స్పిల్ వే పూర్తి కాకుండా కాఫర్ డ్యాం పనుల్ని ఎలా పూర్తి చేస్తారు?. అసలు బుద్ధి ఉన్నవాళ్లెవరైనా ఇలా చేస్తారా?. టీడీపీ అనాలోచిత నిర్ణయం వల్ల డయాఫ్రమ్ వాల్ దెబ్బతిందని సీఎం జగన్ గుర్తు చేశారు.

ఇదీ టీడీపీ పోలవరం ఇంజనీరింగ్ విధానం.వాళ్ల ధ్యాస అంతా డబ్బు స్వాహా పైనే పెట్టారు. (మిగతా 2లో)

## ఎమ్మెల్సీగా ఎన్నికైన కోలా గురువులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అత్యంత సున్నిత స్వభావం, అందరిని ఆదరించే గుణం, వేలాది మంది మత్స్యకారులకు ఆరాధ్య దైవం, విశాఖ నగర పౌరుడు కోలా గురువులు ఎమ్మెల్సీగా ఎన్నికై అందరికీ ఆనందం పంచారు. వైఎస్సార్ సీపీ ఎన్నికల బరిలో ఆరుగురు అభ్యర్థులను నిలుపగా జయమంగళ వెంకటరమణ ఓటమి చెందారు. ఆయనకు బదులుగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పంచుమర్తి అనూరాధ అందరి కంటే ఒక్క ఓటు అధికంగా సాధించి 23 ఓట్లతో శాసనమండలి సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలో వైఎస్సార్‌సీపీ తరఫున మర్రి రాజశేఖర్, పోతుల సునీత, యేసురత్నం, సూర్యనారాయణరాజు, ఇజ్రాయిల్‌తో పాటు గురువులు, ఎన్నిక కాగా క్రాస్ ఓటింగ్ కారణంగా జయమంగళ వెంకటరమణ ఓటమి చెందారు. తెలుగుదేశం శ్రేణుల్లో ఉత్సాహం అధిగమించగా విశాఖ నగరంలో కోలా గురువులు ఎన్నికను అభిమానులంతా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

## గ్రామీణానికివరం బార్క్ నీటి శుద్ధి పరిజ్ఞానం

**న్యూఢిల్లీ:** బాబా అణు పరిశోధనా కేంద్రం (బార్క్) అభివృద్ధి చేసిన నీటి శుద్ధి పరిజ్ఞానం సాయంతో అతి తక్కువ ఖర్చుతో గ్రామీణ ప్రాంతాలకు శుద్ధిచేసిన, సురక్షితమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు పీఎంవో శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. రాజ్యసభలో గురువారం వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ దేశంలోనిగ్రామీణ ప్రాంతాల్లో శుద్ధిచేసిన తాగునీరు అందించే లక్ష్యంతో ఆకృతి ప్రోగ్రాం పేరిట కేంద్ర ప్రభుత్వం అనేక మంది గ్రామీణ పారిశ్రామికవేత్తలకు అల్ట్రా ఫిల్టరేషన్ మెంబ్రేన్ ఆధారిత నీటిశుద్ధి సాంకేతికతను బదలాయించినట్లుతెలిపారు.

బార్క్ అభివృద్ధి చేసిన నీటిశుద్ధి సాంకేతిక పరిజ్ఞానాన్ని కేంద్ర ప్రభుత్వం ఏఏ రాష్ట్రాల్లో విస్తరించింది? ఏ టెక్నాలజీ ఎంత ధరలోఅందుబాటులో ఉన్నాయి? చౌకగా తాగు నీటిని శుద్ధి చేసే ఈ టెక్నాలజీని వాణిజ్యపరం చేసే ఆలోచన ఉందా అంటూ శ్రీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ ఈ వినూత్న నీటి శుద్ధి పరిజ్ఞానం గురించి వివరించారు. బార్క్ రూపొందించి నీటిశుద్ధి సాంకేతిక పరిజ్ఞానం ప్రస్తుతం మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశా, గుజరాత్, కర్ణాటక, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో విస్తరించినట్లు తెలిపారు. అలాగే వాణిజ్యపరంగా దీనిని విస్తరించేందుకు 14 పైగా ప్రైవేటు సంస్థలకు వివిధ రకాల టెక్నాలజీలను బదలాయించినట్లు తెలిపారు.

ఆయా ప్రాంతాల్లో నీటి నాణ్యత ఆధారంగా ఏ విధమైన నీటిశుద్ధి టెక్నాలజీని వినియోగించాలోనిర్ణయించిన మీదట దానిని విస్తరిస్తారని మంత్రి తెలిపారు. నీటిలో సూక్ష్మక్రిములతో నిండిన కాలుష్యం,మలినాలను తొలగించేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ అల్ట్రా ఫిల్టరేషన్ మెంబ్రేన్టెక్నాలజీని, నీటిలో ఆర్సెనిక్/ ఐరన్ వంటి కాలుష్యాన్ని తొలగించేందుకు ఫిజికో కెమికల్ ప్రాసెస్ అసిస్టెడ్ అల్ట్రా ఫిల్టరేషన్ మెంబ్రేన్ టెక్నాలజీని, ఉప్పుతోపాటు అనేక రకాల కాలుష్యాలు తొలగించేందుకు బ్రాకిష్ వాటర్ రివర్స్ ఆస్మోసిస్ ఆధారిత మెంబ్రేన్ టెక్నాలజీ, టీడీఎస్ 5000 నుంచి 35000 పీపీఎం వరకు తొలగించేందుకు సీ వాటర్ రివర్స్ ఆస్మోసిస్ ఆధారిత మెంబ్రేన్ టెక్నాలజీని బార్క్ రూపొందించినట్లు తెలిపారు.

బార్క్ రూపొందించిన మెంబ్రేన్ ఆధారిత నీటిశుద్ధి సాంకేతిక పూర్తిగా స్వదేశీయమైనది, తక్కువ ఖర్చుతో కూడుకున్నదని మంత్రి తెలిపారు. ఈ టెక్నాలజీల ఆధారంగా రూపొందించిన డొమెస్టిక్ వాటర్ ప్యూరిఫైర్స్ మార్కెట్లో లభ్యమయ్యే వాణిజ్యపరమైన రకాలతో పోల్చిచూస్తే 30%-40% వరకు తక్కువ ధరలో అందిస్తున్నట్లుచెప్పారు. ఇంట్లో కుళాయికి అమర్చే డొమెస్టిక్ వాటర్ ప్యూరిఫైర్ 5 వేల రూపాయలు, గంటకు 10 లీటర్ల నీటిని శుద్ధిచేసే సామర్థ్యం గల బీడబ్ల్యుఆర్ఓ-పీఓయూ వాటర్ ప్యూరిఫైర్ 10 వేలు, కమ్యూనిటీ సైజ్ యూఎఫ్ ఆధారిత ఆర్సెనిక్/ ఐరన్ రిమూవల్ యూనిట్ 10 లక్షలు, బీడబ్ల్యుఆర్ఓ మెంబ్రేన్ ఆధారిత కమ్యూనిటీ సైజ్ ఆర్ ఓ యూనిట్ 12 నుంచి 15 లక్షలు, గంటకు 10 వేల లీటర్ల నీటని శుద్ధి చేసే సామర్థ్యం కలిగినఎస్‌డబ్ల్యుఆర్ఓ మెంబ్రేన్ ఆధారిత కమ్యూనిటీ సైజ్ ఆర్వో యూనిట్ 70 నుంచి 85 లక్షల మధ్యలో లభిస్తుందని మంత్రి తెలిపారు.

## తగ్గనున్న రైల్ టిక్కెట్ ధరలు



**ముంబై:** రైల్వే ప్రయాణీకులకు శుభవార్త. ఏసీ-3 టైర్ ఎకానమీ క్లాస్ టికెట్ ధరలు దిగొచ్చాయి. రైలు ప్రయాణాన్ని ప్రయాణీకులకు మరింత చౌకగా అందించేలా రైల్వే మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ వేసవికి ఎండలు మరింత మండ నున్నాయనే వార్తల నేపథ్యంలో తరచుగా రైళ్లలో ప్రయాణించే వారికి ఇది చల్లటి కబురే.

రైల్వే తాజా నిర్ణయంతో ఇప్పుడు తక్కువ ఖర్చుతో ఏసీ-3టైర్ ఎకానమీ క్లాస్ టిక్కెట్‌ను బుక్ చేసుకోవచ్చు. ఏసీ-3టైర్ ఎకానమీ క్లాస్ టిక్కెట్ చార్జీలకు సంబంధించి మునుపటి (నవంబరు 2022) ఆర్డర్‌ను ఉపసంహరించుకుంది. దీని ప్రకారం ఏసీ-3 టైర్ ఎకానమీ క్లాస్ టిక్కెట్ల కొత్త ధర మార్చి 22వ తేదీ నుంచి అమల్లోకి ఉంటుందని బెడ్స్ యథావిధిగా అందజేస్తామని రైల్వే అధికారులు వెల్లడించారు. అలాగే ఇప్పటికే ఆన్‌లైన్‌లో లేదా వ్యక్తిగతంగా టిక్కెట్‌లను బుక్ చేసుకున్న ప్రయాణికులకు వారు చెల్లించిన అదనపు డబ్బు తిరిగిచెల్లించనున్నారు. దీంతో ఏసీ-3 టైర్ ఎకానమీ క్లాస్‌లో ప్రయాణించడం ఇప్పుడు చౌకగా మారింది.

ఉత్తమ, చౌకైన ఏసీ ప్రయాణం సేవను అందించడానికి 3-టైర్ ఎకానమీ కోచ్‌లను సెప్టెంబరు 2021లో ప్రవేశపెట్టింది. 11,277 సాధారణ ఏసీ 3 కోచ్‌లతో పోలిస్తే ప్రస్తుతం 463 ఏసీ 3 ఎకానమీ కోచ్‌లు ఉన్నాయని, సాధారణ AC 3 కోచ్‌ల కంటే AC 3 ఎకానమీ కోచ్‌లలో (మిగతా 2లో)

## ఈ ఎనిమిది రాష్ట్రాల్లో ప్రమాద ఘంటికలు



న్యూఢిల్లీ: ప్రాణాంతక కరోనా వైరస్ మహమ్మారి దేశంలో మళ్లీ విజృంభిస్తోంది. కొత్త కేసులు పుట్టుకొస్తోన్నాయి. మరణాలు సైతం నమోదవుతున్నాయి. ఈ పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అప్రమత్తమైంది. కోవిడ్ స్థితిగతులపై ఆరా తీయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కరోనా వైరస్ పాజిటివ్ కేసులు పెద్ద సంఖ్యలో నమోదవుతోన్న రాష్ట్రాలకు స్టాండర్డ్ ప్రొటోకాల్స్ ను జారీ చేశారు.

దేశవ్యాప్తంగా 1,134 కొత్త కరోనా వైరస్ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇవ్వాళ కూడా ఈ సంఖ్య 1,000 వరకు ఉంటోంది. కొద్దిరోజులుగా సగటున 966 పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి. దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య 7,600కు పెరిగింది. ఈ మధ్యకాలంలో ఎప్పుడూ ఈ స్థాయిలో కొత్త కేసులు పుట్టుకు రాలేదు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కీలక ఆదేశాలను జారీ చేసింది. ఆసుపత్రుల్లో కోవిడ్ మాక్ డ్రిల్స్ ను నిర్వహించాలంటూ ప్రధాని మోదీ సైతం ఆదేశించారు.

మహారాష్ట్రలో బుధవారం ఒక్కరోజే కొత్తగా 334 కరోనా వైరస్ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఒకరు మరణించారు కూడా. ఈ పరిణామాలన్నింటిపైనా కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ స్పందించారు. దేశ రాజధానిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఫిబ్రవరి రెండో వారంలో సగటున 108 రోజువారీ కేసులు నమోదు కాగా- ఇప్పుడు ఈ సంఖ్య 966కు పెరిగిందిని వివరించారు.

అత్యధికంగా కేసులు ఎనిమిది రాష్ట్రాల్లో రోజువారీ కరోనా వైరస్ పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయని రాజేష్ భూషణ్ తెలిపారు. ఈ జాబితాలో మహారాష్ట్ర, గుజరాత్, కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ ఉన్నాయని చెప్పారు. కోవిడ్ కేసుల పెరుగుదల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ తాను ఈ నెల 16వ తేదీన ఈ ఎనిమిది రాష్ట్రాలకు వ్యక్తిగతంగా లేఖ రాసినటలు ఆయన చెప్పారు. ఇప్పుడు విజృంభిస్తోన్నది (మిగతా 2లో)

## మార్చి నెల 25న కర్నాటకలో ప్రధాని పర్యటన

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 మార్చి నెల 25వ తేదీ నాడు కర్నాటక ను సందర్శించనున్నారు. ఉదయం పూట సుమారు 10 గంటల 45 నిమిషాల వేళ కు ప్రధాన మంత్రి చిక్కబళ్ళాపుర లో శ్రీ మధుసూదన్ సాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఎండ్ రిసర్చ్ ను ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం పూట దాదాపు గా ఒంటి గంట వేళ కు ప్రధాన మంత్రి బెంగళూరు మెట్రో లో భాగం గా ఉన్నటువంటి వైట్ ఫీల్డ్ (కడుగోడి) నుండి కృష్ణరాజపుర మెట్రో లైన్ ను ప్రారంభిస్తారు. అంతేకాకుండా, మెట్రో లో ఆయన ప్రయాణం చేస్తారు.

**చిక్కబళ్ళాపురలో ప్రధాన మంత్రి**

ఈ ప్రాంతం లో విద్యార్థులు కొత్త అవకాశాల ను అందుకోవడం లో తోడ్పాటు ను అందించే మరియు తక్కువ ఖర్చు తో కూడినటువంటి ఆరోగ్య సంరక్షణ ను అన్ని వర్గాల వారి కి అందుబాటు లోకి తెచ్చేందుకు ఉద్దేశించిన ఒక కార్యక్రమం లో భాగం గా ప్రధాన మంత్రి శ్రీ మధుసూదన్ సాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఎండ్ రిసర్చ్ (ఎస్ఎమ్ఎస్ఐఎమ్ఎస్ఆర్) ను ప్రారంభించనున్నారు. దీనిని శ్రీ సత్య సాయి యూనివర్సిటీ ఫార్ హ్యూమన్ ఎక్స్ లెన్స్ చిక్కబళ్ళాపుర లోని ముద్దెనహళ్ళి వద్ద గల సత్య సాయి గ్రామం లో ఏర్పాటు చేసింది. గ్రామీణ ప్రాంతం కావడం తో వైద్య విద్య ను మరియు ఆరోగ్య సంరక్షణ ను వ్యాపార ప్రాతిపదిక నుండి తప్పించాలి అనేటటువంటి దృష్టి కోణం తో ఏర్పాటు చేసిన ఎస్ఎమ్ఎస్ఐఎమ్ఎస్ఆర్ అందరికీ వైద్య విద్య ను మరియు నాణ్యత కలిగిన వైద్య చికిత్స సంబంధి సంరక్షణ ను పూర్తి ఉచితం గా అందజేయనుంది. ఈ సంస్థ 2023 విద్య సంవత్సరం నుండి పని చేయడం ప్రారంభిస్తుంది.

**బెంగళూరు లో ప్రధాన మంత్రి**

దేశం అంతటా ప్రపంచ శ్రేణి పట్టణ ప్రాంత గతిశీలత సంబంధి మౌలిక సదుపాయాల ను అభివృద్ధి పరచడం అనే విషయం లో ప్రధాన మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నారు. దీనికి అనుగుణం గా బెంగళూరు మెట్రో రెండవ దశ లో భాగం గా వైట్ ఫీల్డ్ (కడుగోడి) మెట్రో నుండి కృష్ణరాజపుర మెట్రోలైన్ తాలూకు రీచ్-1 విస్తరణ పథకాన్ని ప్రధాన మంత్రి వైట్ ఫీల్డ్ (కడుగోడి) మెట్రో స్టేశన్ లో ప్రారంభించనున్నారు. ఇది 13.71 కిలో మీటర్ ల మేర సాగేటటువంటి రైలు మార్గం అని చెప్పాలి. 4250 కోట్ల రూపాయల ఖర్చు తో ఈ రైలు మార్గం నిర్మాణం జరిగిందిబీ ఈ మెట్రోలైను ను ప్రారంభించడం తో బెంగళూరు లో ప్రయాణీకుల కు స్వచ్ఛమైన, సురక్షితమైన, వేగవంతమైన మరియు సౌకర్యవంతమైనటువంటి ప్రయాణ సదుపాయం అందుబాటు లోకి రానుంది. (మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### పోలవరం అంటే వైఎస్ఆర్.. పూర్తి చేసేది నేనే

చంద్రబాబుకు పోలవరం ఏటీఎం అని స్వయంగా ప్రధాని మోదీనే చెప్పారు. అయినా సరే యెల్లో మీడియా పనులు ఆయనే చేశారంటూ తప్పుడు కథనాలు రాస్తోంది. వాటిని ఎవరూ నమ్మొద్దు. టీడీపీ హయాంలో పోలవరం నిర్మాణం ఒక్క అడుగైనా జరిగిందా? అని ప్రశ్నించారాయన. చంద్రబాబు, దత్తపుత్రుడు సహా ఎల్లో మీడియాకు పోలవరం పేరు పలికే అర్హత లేదని సీఎం జగన్ స్పష్టం చేశారు.

పోలవరం కలల ప్రాజెక్టు అని దివంగత మహానేత వైఎస్ఆర్ చెప్పారు. పోలవరాన్ని ప్రారంభించింది మా నాన్నే వైఎస్ఆరే.. పూర్తి చేసేది ఆయన కుమారుడైన నేనే(సీఎం జగన్ తనను తాను ఉద్దేశిస్తూ..) అని ఉద్ఘాటించారు సీఎం జగన్. అసలు పోలవరం అంటే వైఎస్ఆర్.. వైఎస్ఆర్ అంటే పోలవరం అని పేర్కొన్నారాయన. రివర్స్ టెండరింగ్ ద్వారా రూ. 800 కోట్లు ఆదా చేశామని తెలిపిన సీఎం జగన్.. తమ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే స్పిల్ వే.. అప్పర్ కాఫర్ డ్యాం పూర్తయ్యిందని తెలిపారాయన.

ప్రస్తుతం గోదావరి డెల్టాకు నీరు అందించే పరిస్థితి ఉందని సీఎం జగన్ అసెంబ్లీలో ప్రకటించారు. స్పిల్‌వే పూర్తి చేసి 48 గేట్లు పూర్తి చేశాం. ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలు పూర్తి చేశాం. గోదావరిలో భారీ స్థాయిలో వరద వచ్చినా.. స్పిల్‌వే ద్వారా వరదను నియంత్రించగలిగామని అసెంబ్లీలో ఆయన స్పష్టం చేశారు.

### తగ్గనున్న రైల్ టిక్కెట్ ధరలు

ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. సాధారణ AC 3-టైర్ కోచ్‌లో 72 బెర్తులు ఉంటే, AC3-టైర్ ఎకానమీలో 80 బెర్తులు ఉంటాయి. డేటా ప్రకారం ఏసీ 3-టైర్ ఎకానమీ క్లాస్‌ను ప్రవేశపెట్టిన తొలి ఏడాదిలోనే ఇండియన్ రైల్వే రూ.231 కోట్లు ఆర్జించింది. ఏప్రిల్-ఆగస్టు 2022 వరకు, ఈ కోచ్‌లలో 15 లక్షల మంది ప్రయాణించారు, దీని ద్వారా రూ. 177 కోట్ల ఆదాయం వచ్చింది.

### ఈ ఎనిమిది రాష్ట్రాల్లో ప్రమాద ఘంటికలు

ఒమిక్రాన్ సబ్ వేరియంట్ గా గుర్తించామని అన్నారు.

మహారాష్ట్రలో కొత్తగా 334 కరోనా వైరస్ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఒకరు మరణించారు కూడా. ఈ మధ్యకాలంలో ఎప్పుడే గానీ ఒక్కరోజులో ఈ స్థాయిలో పాజిటివ్ కేసులు రికార్డు కాలేదు. మరణాలు కూడా సంభవించలేదు. యాక్టివ్ కేసుల సంఖ్య 1,648కి చేరింది. ఈ పరిణామాల మధ్య మహారాష్ట్ర ప్రభుత్వం కొన్ని కఠిన నిర్ణయాలను తీసుకునే అవకాశాలు లేకపోలేదు. కోవిడ్ కేసుల సంఖ్య ఆందోళనకరంగా కనిపించిన జిల్లాల్లో ఆంక్షలను విధించవచ్చని తెలుస్తోంది.

### మార్చి నెల 25న కర్నాటకలో ప్రధాని పర్యటన

అంతేకాకుండా, ఇది గతిశీలత లో సౌలభ్యాన్ని వృద్ధి చెందింప చేయడం తో పాటు, నగరం లో ట్రాఫిక్ పరమైన రద్దీ ని కూడా తగ్గిస్తుంది.

### వీఎంఆర్‌డీఏ కార్యదర్శిగా రంగయ్య

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పదవి చేపట్టి ఇంకా ఆరు నెలలు కూడా పూర్తి కాకుండానే వీఎంఆర్‌డీఏ కార్యదర్శి వేణుగోపాల్‌ను మాతృ సంస్థ సీసీఎల్‌ఏ విజయవాడకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఆర్డీఓ రంగయ్యను వీఎంఆర్‌డీఏ కార్యదర్శిగా నియమిస్తూ గురువారం నాడు జీఏడీ ఆదేశాలు జారీ చేసింది. ఇదే జీఓలో నగరంలోని కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి కార్యనిర్వహణాధికారిగా కె.రమేష్ నాయుడును పెనుగంచి ప్రోలు నుండి విశాఖపట్నంకు బదిలీ చేశారు.

### అనకాపల్లిలో భగత్‌సింగ్ వర్ధంతి సభ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశ స్వాతంత్ర్య సమరయోధుడు షహీద్ భగత్ సింగ్ 92వ వర్ధంతి సభ ఈ రోజు సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధంలు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ వర్ధంతి సభలో కార్పొరేట్, మతోన్మాద నిరంకుశ కోరల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. నేటి నుండి మూడు రోజుల పాటు అన్ని ప్రాంతాల్లో భగత్‌సింగ్ వర్ధంతి సభలు నిర్వహించాలని పార్టీ కార్యకర్తలకు, శ్రేణులకు సిపిఎం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.

ఈ సందర్భంగా కె.లోకనాధం మాట్లాడుతూ భారతదేశం స్వతంత్రం కోసం ఎందరో యువ కిషోరాలు తమ ప్రాణాలను తృణప్రాయం అర్పించారని అందులో ముఖ్యుడు భగత్ సింగ్ అని కొనియాడారు. చిన్న వయస్సులోనే బ్రిటీష్ వారి నుండి దేశానికి సంపూర్ణ స్వాంత్ర్యం కావాలని విప్లవ మార్గాన్ని ఎంచుకొని పోరాడారన్నారు. కుల, మత బేదాలు లేకుండా దేశ స్వాతంత్ర్యం కోసం అందర్ని ఐక్యంగా కదిలించిన భగత్ సింగ్ నేడు యువతకు ఆదర్శప్రాయడన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం మతం పేరుతో ప్రజల మధ్య వైసమ్యాలను సృష్టిస్తూ ప్రజా సమస్యలను ప్రక్కదారి పట్టిస్తున్నారు. స్వాతంత్ర్య ఉద్యమ ఫలాలు పేదలకు అందకుండా ఈ తొమ్మిదేళ్ళ బిజెపి పాలనలో కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదను దారాదత్తం చేస్తున్నారని బిజెపి పాలన నుండి దేశానికి ముక్తి కల్పించడమే భగత్‌సింగ్ అర్పించే నిజమైన నివాళి అన్నారు. భగత్ సింగ్ ఆశయ సాధనకు కుల, మతాలకు అతీతంగా ఐక్యంగా పోరాడాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.ప్రభావతి, జి.కోటేశ్వరరావు, ఎం.అప్పలరాజు, డి.వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు, ఆర్.రాము, వి.వి.శ్రీనివాసరావు, గంటా శ్రీరామ్, దేముడునాయుడు, గనిశెట్టి సత్యన్నారాయణ, డి.సత్తిబాబు, ఎ.రాజు, డి.డి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** వైయస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు పూర్తి స్థాయిలో అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి..రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి గురువారం సాయంత్రం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్కు, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా క్యాంపు కార్యాలయం నుంచి హాజరయ్యారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలుబీ వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమంబీ పాఠశాల విద్యా శాఖకు సంబంధించిన డ్రాప్ అవుట్స్, జగనన్న గోరు ముద్ద, మన బడి నాడు-నేడుబీ గ్రామ/వార్డు సచివాలయాల్లో స్పందన, గడప గడపకు మన ప్రభుత్వం అర్జీల పరిష్కారం, ఇతర ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై సీఎస్ జవహర్ రెడ్డి..కలెక్టర్లతో సమీక్షించారు.

అనంతరం జిల్లా కలెక్టరు కృతికా శుక్లా..అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని, ఎస్డీజీ ప్రాధాన్య అంశాలపై వివిధ శాఖల అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. ఇందుకు విద్య, వైద్యం, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమం తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న పాలు, గుడ్లు ఇతర పౌష్టికాహారం గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా తినే విధంగా చూడాలన్నారు. ఈ పౌష్టికాహారం తినడం ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. వయసుకు తగ్గ బరువు, ఎత్తు చిన్నారులు అందరు కలిగి ఉండే విధంగా చూడాలన్నారు. జిల్లాలో గర్భవతులను నూరు శాతం గుర్తించి, వారికి ప్రత్యేక నెంబర్ కేటాయించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ ఆధార్ నమోదు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఇప్పటికే జిల్లాలో ఆధార్ నమోదుకు నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులకు సూచించారు. బడి బయట, డ్రాప్ ఔట్ పిల్లలను గ్రామ, వార్డు స్థాయిలో గుర్తించి వారిని రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించి వారిని వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్సో డీఆర్వో కె.శ్రీధర్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, డీఎం అండ్ హెచ్వో డా. ఆర్.రమేష్, డీసీహెచ్ఎస్ డా. పీబీ విష్ణువర్థిని, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, డీఐఓ డా. ఐ.ప్రభాకర్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు తదితరులు హాజరయ్యారు.

## స్థాయీ సంఘం సమావేశంలో 32 అంశాలు ఆమోదం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సమావేశం గురువారం స్టాండింగ్ కమిటీ చైర్పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయీ సంఘ సమావేశ మందిరంలో నిర్వహించడమైనది. స్థాయీ సంఘం అజెండాలో 34 అంశాలు పొందుపరచగా, అందులో 32 అంశాలు ఆమోదం పొందాయని మిగిలిన 2 అంశాలకు వాయుదా వేయడం జరిగిందని చైర్పర్సన్ తెలిపారు. 1 నుండి 5 వరకు ఉద్యోగుల సర్వీస్ రూల్స్ సంబంధించి ఆమోదించామని, 6, 30 వ అంశాలు ఉద్యోగుల సర్వీస్ రూల్స్ సంబంధించి వాయుదా వేయడమైనదని తెలిపారు. 7 నుండి 25 వరకు రెవెన్యూ విభాగానికి చెందిన వాణిజ్య సముదాయాల లీజుకు సంబంధించి అంశాలు ఆమోదించారని, అలాగే 26వ అంశమైన టెలీకాన్ఫరెన్స్ నిమిత్తం కొత్త ఏజన్సీకి టెండరు ఖరారు అయ్యే వరకు పాత ఏజన్సీ కొనసాగించేందుకు ఆమోదించడమైనదని, 27 నుండి 29 వరకు ఇంజినీరింగ్ సంబంధించి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ అదనపు నిర్మాణాలకు రూ.133.08లక్షలతో అంచనాలకు సంబంధించి అంశాలు ఆమోదించాలని తెలిపారు. 31 నుండి 34 వరకు మెకానికల్ విభాగానికి గాను 142 లక్షలు వాహనాల మరమ్మత్తులు, ఏడాదిపాటు డ్రైవర్ల నియామకంనకు సంబంధించి అన్ని జోన్ల నుండి పబ్లిక్ హెల్త్ విభాగము ల నందు గల వల్కనైజింగ్ నెక్ లను అందించుటకు ఆమోదించడమైనదని చైర్పర్సన్ తెలిపారు.

## ధాన్యం రవాణా బిల్లు బకాయిలు చెల్లించండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** :ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు ధాన్యాన్ని ట్రాన్స్పోర్ట్ చేసే వాహనాలకు ట్రాన్స్పోర్ట్ బిల్లు బకాయిలు ఇవ్వాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్ తో జనసేన పార్టీ నాయకులు గొర్లి చంటి, వంగల దాలినాయుడు ధాన్యం ట్రాన్స్పోర్ట్ చేసిన లారీలు, వ్యాన్ యజమానులు రాయపురెడ్డి మధు, కుమిలి రాంబాబు, కొర్లాపు నర్సింగరావు, తెర్లి సంతు, బడే చిన్నం నాయుడు, పాత కృష్ణమూర్తి నాయుడు తదితరులు కలిసి ధాన్యం ట్రాన్స్పోర్ట్ బకాయి బిల్లుల విషయమై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనకదుర్గ మినీ ట్రాన్స్పోర్ట్ యూనియన్ తరపున పార్వతీపురం పిఎసిఎస్ తో ఒప్పందం కుదుర్చుకొని డిసెంబర్ నుండి జనవరి వరకు జిల్లాలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి, ఆయా మిల్లులకు లారీలు, మినీ వ్యాన్లతో ధాన్యాన్ని తరలించడం జరిగిందన్నారు. దానికి సంబంధించిన బాడుగ సుమారు రూ.2.50 లక్షలు ఇంతవరకు చెల్లించలేదన్నారు. చేతి డబ్బులు పెట్టుకొని డీజిల్ వేసుకొని ధాన్యాన్ని ట్రాన్స్పోర్ట్ చేయడం జరిగిందని, నెలలు తరబడి బిల్లులు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని జాయింట్ కలెక్టర్ వద్ద వారు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే తమ ట్రాన్స్పోర్ట్ బిల్లు బకాయిలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ బిల్లులు చెల్లింపు వారం వారం జరుగుతుందని, ఇప్పటికే బిల్లులు దాదాపు చెల్లించడం జరిగిందని కనకదుర్గ మినీ ట్రాన్స్పోర్ట్ సంబంధించిన ట్రాన్స్పోర్ట్ వ్యవహారం తమ దృష్టిలో లేదని, తక్షణమే చెల్లింపు చర్యలు చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా వారు జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు

## స్వీడన్‌తో జేఎన్‌టీయూకే ఒప్పందం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జెఎన్‌టియుకె ప్రాంగణంలో గురువారం విసి కాన్ఫరెన్స్ హాలు నందు ఫారన్ యూనివర్శిటీస్ రిలేషన్స్ (ఎఫ్‌యుఆర్) డైరెక్టరేట్ ఆధ్వర్యంలో స్వీడన్‌లోని బ్లెకింగే ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బిటిహెచ్) మరియు జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయాల మధ్య గల ఎంఓయు.ను కొనసాగిస్తూ ఇరు యూనివర్శిటీ అధికారులు ఒప్పందం చేసుకున్నారు. జెఎన్‌టియుకె నుండి గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు, రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, ఎఫ్‌యుఆర్ డైరెక్టర్ ప్రొ.ఎస్.శివనాగరాజులు విచ్చేయగా బిటిహెచ్ ఉపకులపతి ప్రొ.మాట్స్ వైబెర్గ్, ఇంటర్నేషనల్ డైరెక్టర్ మాట్స్ వాల్టర్, డిప్యూటీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ శ్రీ గురుదత్ వేల్పుల, కో-ఆర్డినేటర్ శ్రీ ఫణిశేఖర్‌లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు మాట్లాడుతూ జెఎన్‌టియుకె మరియు స్వీడన్‌లోని బ్లెకింగే ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బిటిహెచ్)ల మధ్య 2008లో కుదిరిన ఒప్పందం ద్వారా ఐసిపి కోర్సులలో భాగంగా జెఎన్‌టియుకె విద్యార్థులు బిటిహెచ్‌లో విద్యనభ్యసించడం జరుగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ముఖ్యంగా ఐసిపి (3+1+2) కోర్సులలో ఇంజనీరింగ్‌లో మంచి ఆదరణ ఉన్నటువంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్ కోర్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. దీనికి సంబంధించి అడ్మిషన్ నోటిఫికేషన్ జారీ, జెఎన్‌టియుకె ఉన్నతాధికారుల బృందం స్వీడన్‌లోని బిటిహెచ్‌లో పర్యటించడం వంటి అంశాలపై చర్చించారు. ఈ ఏడాది ఆగష్టులో ఐసిపి విద్యార్థులతో ప్రత్యేక సెషన్ నిర్వహించనున్నట్లు వివరించారు.

అనంతరం జెఎన్‌టియుకె ఉన్నతాధికారులు మరియు బిటిహెచ్ అధికారులు ఎంఓయు.పై సంతకం చేసి ఒప్పందం పత్రాలను మార్చుకున్నారు.

తదుపరి బిటిహెచ్ ఉన్నతాధికారుల బృందం జెఎన్‌టియుకెలోని యుసిఇకె సిఎస్‌ఈ మరియు ఈసిఈ విభాగాలను సందర్శించి ఐసిపి విద్యార్థులతో ముచ్చటించారు. ఇంటిగ్రేటెడ్ కొలాబొరేటివ్ ప్రోగ్రామ్ (ఐసిపి)లపై కొనసాగుతున్న సహకారంపై అధికారులతో చర్చించారు.

ఈ కార్యక్రమంలో డిఏఏ ప్రొ.సిహెచ్.సాయిబాబు, డిఏపి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ, ఆర్&డి డైరెక్టర్ ప్రొ.వి.రవీంద్ర, డిఇ ప్రొ.బి.బాలకృష్ణ, డిఏ ప్రొ.కె.పద్మరాజు, ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ.జి.యేసురత్నం, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.యు.వి.రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

| | |
|---|---|
| పంచాంగం | శుక్రవారం 24-03-2023<br>శోభకృత్ నామ సంవత్సరము<br>ఉత్తరాయణం వసంత రుతువు<br>చైత్ర మాసం |
| తిథి | : శు. తదియ రా. 07.28 |
| నక్షత్రం | : అశ్వని ప. 03.48 |
| వర్జ్యం | : ఉ. 11.41 ల 01.15 |




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


## విశాఖలో క్రూయిజ్ టూరిజం
### కిషన్ రెడ్డి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నంలో టూరిజాన్ని ప్రోత్సహించడంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలలో ప్రధానంగా సింహాచలం దేవాలయం మరియు ,క్రూయిజ్ టెర్మినల్ కోసం నిధుల కేటాయింపు..

కేంద్ర ప్రభుత్వ సహకారంతో విశాఖపట్నం టూరిజంనులి లిప్రోత్సహించేందుకు ఏపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎంపీలి లిజీవీఎల్ వ్యాఖ్య.

ఈరోజు రాజ్యసభలో ఎంపీ జీవీఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, విశాఖపట్నం ఓడరేవులోని ఔటర్ హార్బర్‌లో క్రూయిజ్ బెర్త్ మరియు ఛానల్ బెర్తుల నిర్మాణానికి కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ నిధులు మంజూరు చేసిందని పర్యాటక శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి తెలిపారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.38.50 కోట్లు కాగా రూ.29.91 కోట్లను పర్యాటక మంత్రిత్వ శాఖ విశాఖపట్నం పోర్టు ట్రస్టుకు ఇప్పటికే విడుదల చేసినట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

విశాఖపట్నంలోని క్రూయిజ్ టెర్మినల్ విషయానికొస్తే, దాని నిర్మాణానికి ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖ విశాఖపట్నం పోర్ట్ అథారిటీకి ఆర్థిక సహాయం అందించిందని,తద్వారా 64% నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని శ్రీ కిషన్ రెడ్డి తెలియజేసారు.

ఇంకా, ప్రసాద్ పథకం కింద, విశాఖపట్నంలోని సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో యాత్రికుల సౌకర్యాల అభివృద్ధి కోసం కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ 2022-23లోనే రూ.54.04 కోట్ల కేంద్ర ఆర్థిక సహాయాన్ని అందించడానికి నిర్ణయించిందని మంత్రి తెలిపారు

క్రూయిజ్ టూరిజం అనేది అత్యంత శక్తివంతమైన మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఒకటని, మరియు ఇది పర్యాటక మంత్రిత్వ శాఖ ప్రాధాన్యతా రంగాలలో ఒకటిగా పేర్కొంటూ, 2022 మే14 మరియు 15వ తేదీలలో జరిగిన మొదటి ఇన్‌క్రెడిబుల్ ఇండియా ఇంటర్నేషనల్ క్రూయిజ్ కాన్ఫరెన్స్ లో మంత్రి శ్రీ కిషన్ రెడ్డి తెలియజేశారు. దేశంలోని క్రూయిజ్ హబ్‌లుగా విశాఖపట్నంతో సహా దేశంలోని వివిధ ఓడరేవులలో భారతదేశ క్రూయిజ్ రంగం టూరిజం పరిశ్రమలో విస్తారమైన వ్యాపార అవకాశాలను ప్రదర్శించినదని తద్వారా విస్తారమైన అభివృద్ధి కి అవకాశాలు రంగంగా క్రూయిజ్ టూరిజం రంగాన్ని మంత్రి అభివర్ణించారు.

## విశాఖ మహానగరంలో హెూంగార్డు వీరంగం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** క్రైమ్ డిపార్ట్మెంట్ స్పెషల్ పోలీస్ అంటూ హల్చల్ చేసిన కంత్రి హెూంగార్డు. పట్టపగలే అపార్ట్మెంట్లోకి చొరబడి మహిళలను ఎంక్వయిరీ చేయాలంటూ వీరంగం. మద్యం మత్తులో అపార్ట్మెంట్ వాసులపై బూతుల దండకం. ఐడెంటి కార్డు చూపించండి అంటూ అడిగినందుకు అపార్ట్మెంట్ వాసులపై దాడి. మీ అంతు చూస్తా అంటూ కాలు చేయి తీసేస్తానంటూ బెదిరింపులు. కంత్రి హెూంగార్డుపై మహారాణి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన స్థానికులు.

## ఎస్.సి. కార్పొరేషన్ ఇడి గా సుధారాణి



**విజయనగరం:** జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా ఎం.సుధారాణి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇంచార్జ్ ఇడి గా విధులు నిర్వహించిన పద్మావతి నుంచి, సుధారాణి గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఆమె శ్రీకాకుళం జిల్లాలో పలు మండలాల్లో తాసిల్దార్ గా విధులు నిర్వహించారు. తాజాగా నందిగామ మండల తాశిల్దార్ గా ఉంటూ, డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొంది, జిల్లాకు ఇడి గా బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఇడికి కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 24-03-2023


## తల్లి తండ్రుల గురించి ధర్మ శాస్త్రం ఏమి చెబుతుంది

(1) ఈ సమస్త భూమి కంటే బరువైనది తల్లి.

(2) ఆకాశము కన్నా ఉన్నతుడు తండ్రి.

(3) ఒక్కసారి తల్లికి, తండ్రికి నమస్కరించిన గోదానము చేసిన పుణ్యము వచ్చును.

(4) సత్యం తల్లి - జ్ఞానం తండ్రి.

(5) పదిమంది ఉపాధ్యాయులకంటే ఆచార్యుడు గొప్పవాడు. వందమంది ఆచార్యుల కంటే తండ్రి గొప్పవాడు.

ఆ తండ్రి కంటే వేయి రెట్లు గొప్పది జన్మనిచ్చిన తల్లి.

(6) తల్లితండ్రులకు సేవ చేస్తే ఆరుసార్లు భూప్రదక్షిణ చేసిన ఫలమూ, వెయ్యిసార్లు కాశీయాత్ర చేసిన ఫలమూ, వందసార్లు సముద్ర స్నానము చేసిన ఫలమూ దక్కుతాయి.

(7) ఎవరు మాతృదేవతను సుఖముగ ఉంచరో, సేవించరో వారి శరీర మాంసాలు శునక మాంసము కన్నా హీనం.

(8) ఎంతటి శాపానికైనా నివృత్తి ఉంటుంది కానీ, కన్నతల్లి కంట కన్నీరు తెప్పించిన లక్ష గోవులు దానమిచ్చినా, వెయ్యి అశ్వమేధ యాగాలు చేసినా ఆ పాపం పోదు.

(9) తను చెడి తన బిడ్డలను చెడగొట్టిన తండ్రిని అసహ్యించుకున్నా తప్పులేదు. చెడు నడతతో ఉన్న తల్లిని నిరాదరించినా అది తప్పే అని ధర్మశాస్త్రం చెబుతోంది.

(10) తల్లిని మించిన దైవం లేదు ? గాయత్రిని మించిన మంత్రం లేదు.

## రామజోగిపేటలో భవనం కుప్పకూలిన సంఘటనలో క్షతగాత్రులను,మృతుల బంధువులకు జీవీఎల్ పరామర్శ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ మహా నగర పరిధిలో కలెక్టర్ ఆఫీస్ మరియు కేజీహెచ్ హాస్పిటల్‌లకు కూత వేటు దూరం లో 29 వార్డు రామజోగిపేటలో మూడు అంతస్థుల భవనం కుప్పకూలిన ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, నలుగురిలో తలకు గాయం తగిలి సర్జరీ జరుగుతున్న మహిళ సాకెటి కళ్యాణి (35) మరియు తలకు,కాళ్లకు గాయాలు అయిన ఆమె భర్త సాకెటి రామారావు (40), ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇతర క్షత్రగాత్రులు దుర్గాప్రసాద్,అతని భార్య అంజలి, కొమ్మిశెట్టి శివ శంకర్ రావు లను బిజెపి ఎంపీ శ్రీ జీవీఎల్ నరసింహారావు ఢిల్లీ నుండి ఫోన్లో పరామర్శించారు. స్థానిక బిజెపి కార్యకర్తలు, నాయకులను వెంటనే కేజీహెచ్ కు పంపించి క్షతగాత్రులకు ఫోన్లో పరామర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి ప్రభుత్వపరంగా అవసరమైన సహాయానికై తాను చొరవ తీసుకుంటానని జివిఎల్ వారికి తెలియజేసి, ధైర్యం చెప్పడం జరిగింది.

నిన్ననే పుట్టినరోజు జరుపుకున్న చిన్నారి అంజలి మరియు మరణించిన ఆమె సోదరుని మృతి పట్ల ఎంపీ జీవీఎల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ వాళ్లకు కావాల్సిన వైద్య సహకారానికై కలెక్టర్ మరియు కెజిహెచ్ అధికారులతో మాట్లాడ తానని వారికి హామీ ఇచ్చారు..

ప్రమాదంలో మరణించిన బీహార్ రాష్ట్రానికి చెందిన చోటూ సంబంధికులకు, స్థానిక బీహార్ రాష్ట్రానికి చెందిన వారి ద్వారా సమాచారం తెలియజేయడం జరిగిందని వారికి అవసరమైన సహాయానికై తాము సిద్ధంగా ఉన్నామని ఎంపీ జీవీఎల్ తెలియజేశారు..

## భూముల రీసర్వే వేగవంతం చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు - భూరక్ష పథకంలో భాగంగా చేపట్టిన సమగ్ర భూసర్వే జిల్లాలలో మరింత వేగవంతం చేయాలని సీసీఎల్ఏ స్పెషల్ సిఎస్ జి.సాయిప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు , జాయింట్ కలెక్టర్లు తో సర్వే పూర్తైన భూముల వివరాల అప్ లోడింగ్ , పునాది రాళ్ళు స్థాపన , రోవర్స్ పనితీరు , డ్రోన్స్ ఫ్లై తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ సిఎస్ మాట్లాడుతూ సర్వే పూర్తైన భూముల వివరాలు వెబ్ ల్యాండ్ లో త్వరిత గతిన అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువు లోపు ఎంపిక చేసిన గ్రామాల్లో భూముల రీసర్వే వేగవంతంగా చేపట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా డ్రోన్ సర్వే, 13 నోటిఫికేషన్, ఓఆర్ఐ ఇమేజ్లు, పట్టాదారు పాసు పుస్తకాల మంజూరు అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. తిరస్కరించే దరఖాస్తులను ర్యాండమ్గా చెక్ చేసి సంబంధిత అధికారులతో సమీక్షించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా నుండి జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ , సర్వే శాఖ ఏడీ విజయకుమార్ , ఎస్డీసీ తదితరులు పాల్గొన్నారు.

## మణి భూషణ్ " టెంపుల్ టూరిజం " కంటైనర్ ఫార్మ్ హౌస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ మరియు రాబ్ గ్రూప్ ఇండియా వారి సంయుక్త నిర్వహణ లో గోల్డెన్ ట్రీ డెవలప్ర్స్ వారి సౌజన్యం తో తెలుగు వారి తొలిపండగ ఉగాది సందర్భంగా ప్రపంచ పర్యాటకులకు """ టెంపుల్ టూరిజం """ అనే కాన్సెప్ట్ తో ప్రాచీన దేవాలయ సమూహం లో , సహజ వాతావరణం లో, అత్యున్నత సౌకర్యాలతో , ఆధునిక వసతులతో , తక్కువ పెట్టుబడితో ప్రతి ఒక్కరి కి స్వంత ఇంటి కల ను నిజం చేసే దిశగా ఈరోజు సరికొత్త వెంచర్ బ్రోచర్ ను ప్రముఖుల మధ్య స్థానిక ఆఫీస్ లో అంగరంగ వైభవంగా విడుదల చేసారు, ఈ సందర్భంగా ప్రముఖ దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ మణి భూషణ్ మాట్లాడుతూ పర్యాటక రంగ అభివృద్ధికి , సమాజ శ్రేయస్సుకు, ఆర్థిక స్వావలంబనకు, ఉపాధి మరియు భరోసా కు పాటుపడుతూ ఎన్నో కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న మా సంస్థ చేస్తున్న ఈ ప్రయత్నానికి మీ ఆశీస్సులు కోరుతూ మాతో భాగస్వామ్యం అవ్వాలని, ఇదే నా ఆహ్వానం అని పిలుపునిచ్చారు, అలాగే టెంపుల్ టూరిజం మరియు కంటైనర్ ఫార్మ్ హౌస్ కోసం వివరాలు తెలిపారు.

విశాఖ నగరానికి అతి సమీపంలో విజయనగరం సిటీ కి దగ్గరగా గరివిడి మండలం పెద్దబంటుపల్లి లో ప్రపంచ పర్యాటకులకు స్వర్గధామ రిసార్ట్, చందన మొక్కల తోటలో నిర్మాణం జరగబోతున్నది, సుమారు 7 ఎకరాల స్థలం లో అతిపెద్ద సహస్ర లింగ దేవాలయం మరియు దివ్య ఆధ్యాత్మిక క్షేత్రంలో ప్రతి ఒక్కరికి 100 గజాల స్థలం తో పాటు 200 ఎస్.ఎఫ్.టి లో కంటైనర్ ఫార్మ్ హౌస్ కట్టించి అన్ని సదుపాయాలతో అనగా ఏసి, మంచినీరు, డబల్ బెడ్, కుర్చీలు, టీపాయ్, డ్రెస్సింగ్ టేబుల్, టీవీ, స్మాల్ ఫ్రిడ్జ్, ఇండక్షన్ స్టవ్ వంటి ఆధునిక సౌకర్యాలతో మీకు అందించేందుకు మా ఉత్తమ ఇంజనీర్స్ 24 గంటల హెల్ప్ లైన్ 9848418582 ద్వారా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని. " స్థలం , ఇల్లు , అద్దె " అన్ని మీకే అనే కాన్సెప్ట్ లో " టెంపుల్ టూరిజం " అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు . విశాఖ, విజయనగరం , శ్రీకాకుళం జిల్లాలకు ప్రజలకు , పర్యాటకులకు కంటైనర్ ఫార్మ్ హౌస్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, అందరికి శ్రీ శోభ కృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఎం డి . రాజశేఖర్ , సన్ మూర్తి , ఎడ్విన్ , డాక్టర్ ప్రవీణ్ , రామేశ్వరి అక్క , ఎడిటర్ నీరజ , హీరో ఆదిత్యభూషణ్ , సాయి గీత , సత్యవాణి , మాధురి , అక్కు నాయుడు , మురళి , కళ , మోహన్ , సీఈఓ సీతారామ స్వామి , స్టాఫ్ మరియు మిత్రులు హాజరయ్యారు.

## రియల్‌మి సీ55 ఆవిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన టెక్నాలజీ బ్రాండ్ రియల్ మి 64 ఎంపీ కెమెరా, 33డబ్ల్యు ఛార్జింగ్‌తో ఎంట్రీ-లెవల్ ఛాంపియన్‌కి కొత్త బెంచ్‌మార్క్ రియల్‌మి సీ55 ను ఆవిష్కరించింది. అత్యాధునిక ఫీచర్లు, సొగసైన డిజైన్, శక్తివంతమైన పనితీరుతో రియల్‌మి సీ55, స్టైల్, కార్యాచరణను సజావుగా మిళితం చేసే స్మార్ట్ ఫోన్‌ను కోరుకునే వినియోగదారులను ఆకర్షించేలా రూపొందించబడింది. ఈ సందర్భంగా రియల్‌మి ఇండియా సీఈవో, రియల్‌మి వీపీ, రియల్‌మి ఇంటర్నేషనల్ బిజినెస్ గ్రూప్ ప్రెసిడెంట్ మాధవ్ షేత్ మాట్లాడుతూ వినియోగదారులకు వారి జీవనశైలికి సరిపోయే సరికొత్త సాంకేతికతను అందించడానికి రియల్‌మి కట్టుబడి ఉందన్నారు. సరికొత్త వ్యూహాత్మక అప్‌గ్రేడ్‌తో కొత్త శ్రేణి సీ సిరీస్ స్మార్ట్ ఫోన్‌లు లీప్-ఫార్వర్డ్ టెక్నాలజీతో ముందుకు నడిపిస్తాయన్నారు. కెమెరా, స్టోరేజ్, ఛార్జింగ్, డిజైన్ అనే నాలుగు కీలక రంగాలలో సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకొస్తాయన్నారు. ఆకట్టుకునే పనితీరు, అత్యుత్తమ ఫీచర్‌లతో తమ స్మార్ట్ ఫోన్‌ల నుంచి ఎక్కువ కోరుకునే వారికి రియల్‌మి సీ55 సరైన ఎంపిక అవుతుందన్నారు. సీ-సిరీస్ లో సీ అంటే చాంపియన్ కు ప్రతీక అన్నారు.

యువతరం వ్యక్తిత్వం, శైలిని ప్రతిబింబించే వ్యూహాత్మక అప్‌గ్రేడ్‌తో కూడిన పరికరాన్ని తీసుకువస్తున్నందుకు సంతోషిస్తున్నామన్నారు. రియల్‌మి సీ55 ఒక కొత్త బెంచ్‌మార్క్ ని నెలకొల్పుతుందని విశ్వసిస్తున్నామని తెలిపారు. ఎంట్రీ-లెవల్ సెగ్మెంట్‌లో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పుతూ 64ఎంపీ కెమెరాతో రియల్‌మి సీ55 వస్తుందన్నారు. అదనంగా 8ఎంపీ సెల్ఫీ కెమెరాను కలిగి ఉందన్నారు. రియల్‌మి సీ సిరీస్ లో మొదటిసారిగా ఎక్స్ క్లూజివ్ స్ట్రీట్ ఫోటోగ్రఫీ మోడ్‌తో సహా అనేక రకాల ఫోటోగ్రఫీ ఫంక్షన్‌లను కలిగి ఉందన్నారు. 33డబ్ల్యు సూపర్ వూక్ ఛార్జ్‌తో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పిందన్నారు. ఇది కేవలం 29 నిమిషాల్లో 50 శాతం ఛార్జింగ్ వేగానికి వీలు కల్పిస్తుందని తెలిపారు.

రియల్‌మి సీ55 90Hz FHD+ డిస్‌ప్లేను కలిగి ఉందన్నారు. ఇది సున్నితమైన అనుభవం కోసం ఈ ధర విభాగంలో అతిపెద్ద డిస్‌ప్లే కలిగిఉంటుందని పేర్కొన్నారు. కేవలం 7.89ఎంఎం మందంతో ఇది ఈ విభాగంలో అత్యంత సన్నని స్మార్ట్ ఫోన్ అన్నారు. ఇది మీడియా టెక్ హీలియో GJ88 చిప్‌సెట్, 12nm ప్రాసెస్ టెక్నాలజీ కారణంగా ఆకట్టుకునే పనితీరును కలిగి ఉందన్నారు. అది దీనికి 273,364 అనే అద్భుతమైన Antutu బెంచ్‌మార్క్ స్కోర్‌ను సంపాదించిందన్నారు.

## ఉగాది సందర్భంగా నూకాంబిక ఆలయానికి పోటెత్తిన భక్తులు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజలఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి బుధవారం ఉగాది తెలుగు పండుగ సందర్భంగా అమ్మవారి ప్రత్యేక అలంకరణ చేశారు, అమ్మవారు ప్రత్యేకంగా అలంకరణ చేసి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది సందర్భంగా ఆలయ మండపంలో రేజేటి చక్రవర్తి పంచాంగ చదివి భక్తులకు వినిపించారు, అమ్మవారిని దర్శించుకున్న. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కుటుంబ సమేతంగా చేసుకున్నారు, డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు కుటుంబ సభ్యులు, పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు, జడ్పీ వైస్ చైర్మన్ బీశెట్టి వెంకట సత్యవతి కుటుంబ సమేతంగా, ఫైర్ శాఖ డీఎఫ్ఓ లక్ష్మణ స్వామి,సిఐలు మోహన్ రావు, రవికుమార్, శ్రీనివాసరావు, వీరిని డిప్యూటీ కమిషనర్ పండగ ప్రత్యేక అధికారిని ఎం సుజాత, ఆలయ సహా కమిషనర్ ఎస్ చంద్రశేఖర్ సత్కరించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవదాయ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు.

## నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ దర్శించుకున్నారు. నెలరోజుల పాటు జరిగే అమ్మవారి జాతర మహోత్సవాలను ఆయన లాంచనంగా ప్రారంభించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవస్థాన అధికారులు, అర్చకులు మంత్రి అమర్నాథ్ కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగే అమ్మవారి ఉత్సవాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. అలాగే పార్కింగ్ సౌకర్యాన్ని మరింతగా మెరుగుపరిచామని, వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులను ఆలయం వద్దకు చేర్చే విధంగా అదనపు సర్వీసులు నడిపేందుకు ఆర్టీసీ అధికారులతో చర్చించామని అని చెప్పారు. అమ్మవారి కృప ఈ రాష్ట్ర ప్రజలపై, ముఖ్యంగా అనకాపల్లి జిల్లా వాసులపై ఉండాలని అమ్మవారిని ప్రార్థించామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. రాష్ట్ర ప్రజలకు ఈ సందర్భంగా ఆయన ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరం ప్రజలు మరింత సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర యావత్ బాలలపై ఉండాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నూకాలమ్మ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్రంలోని యావత్ బాలలపై ఉండాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ గొండు సీతారాం అన్నారు.బుధవారం సతీ సమేతంగా అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయానికి వచ్చిన ఆయనకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి చంద్ర శేఖర్ ఆహ్వానం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు వేద ఆశీర్వచనం అందించారు,అనంతరం సీతారాం మాట్లాడుతూ మహిమగల అమ్మవారుగా పేరు ప్రఖ్యాతలు గల నూకాలమ్మ అమ్మవారు రాష్ట్రంలోని యావత్ బాలలకు ఆయురారోగ్యాలు చేకూర్చి అభివృద్ధి పథంలో పయనించే విధంగా కృప,ఆశీస్సులు అందించాలని కోరుకున్నట్లు సీతారాం తెలిపారు.

ఆయన వెంట స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అసిస్టెంట్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శశికళ,దేవాదాయ శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అనకాపల్లిలో ఏపీయూడబ్ల్యూజే విలేఖరుల నిరసన




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల కనీస కోర్కెలు పరిష్కరించకపోవడం అన్యాయమని ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు అన్నారు. గురువారంఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమం లో భాగంగా అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు జర్నలిస్టుల సమస్యలపై ఏవో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి మృతికి అనకాపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూజర్నలిస్టులపై దాడులు అరికట్టాలి, జర్నలిస్టుల భద్రత చట్టం అమలు చేయాలి, పత్రికా స్వేచ్ఛను కాపాడి పత్రిక రంగ అస్తిత్వాన్ని పరిరక్షించాలి. పాత్రికేయుల వృత్తి వేతన భద్రత హక్కులను రక్షించాలి, ఆంధ్రప్రదేశ్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అక్రిడిటేషన్లు హెల్త్ ఇన్సూరెన్స్ జర్నలిస్ట్ సంక్షేమ నిధి పథకాలు అమలు చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మద్దాల రాంబాబు,జిల్లా సెక్రెటరీ పెంటకోట జోగినాయుడు,సీనియర్ జర్నలిస్టులు మద్దాల కృష్ణారావు, పెంటకోట సీతారాం,ఆడారిదేవకి,మళ్లభాస్కరరావు,అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొయిలాడ చంద్రశేఖర్, సెక్రటరీ నటరాజ్, వీడివి కొండలరావు,కె.బానోజీ రావు, కాంద్రేగుల మోహన్ బాబు, భీమరశెట్టి నూకేష్,వీరబాబు,రామచంద్రరావు, రమణా జి,మొల్లేటి గంగాధర్,డీడీశ్రీనివాసరావు,సిలపరిశెట్టి ప్రసాద్ బాబు,సిహెచ్ అవతారం, పావడ సన్యాసిరావు,బోసుబాబు, నగిరెడ్డిశివాజీ, నాయుడు,శ్రీనివాసరావు, మణి కుమార్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం పురస్కరించుకొని వాసవి క్లబ్ జోన్ చైర్మన్ పి.వి.ఎం. నాగజ్యోతికి ఘన సన్మానం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం లో మేజర్ పంచాయతీ కొత్తకోట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలతో మహిళ దినోత్సవం జరుపుకున్నారు. ఈ మహిళా దినోత్సవ వేడుకల్లో వాసవి క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ పీవీఎం నాగజ్యోతి ని ఘనంగా సత్కరించడం జరిగింది.గత కొద్ది సంవత్సరాలుగా కొత్తకోటలో వాసవి వనిత క్లబ్ ను నిర్విఘ్నంగా నడిపిస్తున్న నాగజ్యోతి ని పలువురు మహిళలు అభినందించారు. వాసవి క్లబ్ కోసం నిరంతరం కృషి చేస్తూ ఈ సంవత్సరం నూతన కార్యవర్గం ఏర్పడడానికి ఈమె ఎంతో కృషి చేశారు.

క్లబ్ విషయంలోనే కాకుండా విద్యారంగంలోనూ, సేవా రంగంలోనే కాక వివిధ రంగాలలో ఎంతో కృషి చేస్తూ ఆల్రౌండ్ డెవలప్మెంట్ సాధించిన శ్రీమతి నాగజ్యోతి ని ఆ క్లబ్ ప్రెసిడెంట్ కేదారిశెట్టి హారిక, సెక్రటరీ పెనుగొండ కృష్ణవేణి, ట్రెజరర్ కేదారిశెట్టి లావణ్య,వైస్ ప్రెసిడెంట్ కేదారిశెట్టి బంగారుతల్లి మరియు వాసవి వనిత క్లబ్ సభ్యులు అందరూ నాగజ్యోతి సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

# దేశభక్తికి, స్వేచ్ఛకు, త్యాగనిరతికి ప్రతీక భగత్ సింగ్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** భరత మాత దాస్య శృంఖలాలు తెంచేందుకు చిరునవ్వుతో ఇరవైమూడేళ్లకే ఉరికంబమెక్కిన వీర కిషోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్లని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తోట రమేష్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష్య కార్యదర్శులు బంటు ప్రవీణ్ కుమార్, డి. పండు, పి. రాజశేఖర్ అన్నారు. భగత్ సింగ్ 92 వ వర్ధంతి సందర్భంగా గురువారం పార్వతీపురం పట్టణ పాత బస్టాండ్ కూడలి వద్ద గల భగత్ సింగ్ విగ్రహానికి డివైఎఫ్ఐ, ఎఫ్ఎఫ్ఐ, యుటిఎఫ్ నాయకులు పూలమాల వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ అతని సహచరులు భారత దేశ దాస్య శృంఖలాలు తెంచేందుకు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మహిళలను, మైనారిటీలను నిరక్షరాస్యులను చేసి దేశాన్నీ అజ్ఞాన అంధకారంలోకి నెట్టేసిన పెత్తందారీతనం పోవాలన్నా స్వాతంత్రం సాధనతో పాటు విప్లవం వర్ధిల్లాలని నినదించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని, నేటి యువతరానికి ఆదర్శమని అన్నారు. నేడు అదానీ అంబానీ వంటి దోపిడీ శక్తులు బ్రిటిష్ వాడి దోపిడీని మించిపోగా ఆ దోపిడిగాల్లకు మతోన్మాదం తోడై దేశం అధమ స్థానికి చేరుతుందని, ప్రపంచ నిరుద్యోగ సూచీలు మనదే ఉన్నత స్థానం, ఆకలి సూచీలో మొదటి స్థానం, నిరక్షరాస్యత సూచీలో అగ్రస్థానం, రోగుల సూచీలో ఒకటో స్థానం, ఒకటేమిటి మానవాభివృద్ధి సూచికలన్నింటిలో భారత దేశామే అధమ స్థానంలో ఉన్నదన్ని ఎందుకింత హీన స్థితిలో ఉందో భగత్ సింగ్ భావనలతో నేటి యువతరం ఆలోచించాలని కోరారు. నేటి విషాదం ఏమంటే బ్రిటిష్ వాడి బూట్లు నాకినోల్లు దేశానికి పాలకులు కావడం మన దౌర్భగ్యమని వాపోయారు. కరోనాను పారద్రోలడానికి దీపాలు వెలిగించడం, పల్లాలు మోగించడం, ఆవు పేడ పూసుకోడం వంటి వైద్యాలు చేసి దేశంలో నలభై లక్షల మంది ప్రజల చావుకు కారణమైనారని, మతోన్మాదం ఎంత భయంకరమైనదో ఆనాడే స్పష్టంగా వివరించిన మహనీయుడు భగత్ సింగ్ తెలిపారని అన్నారు. డబ్బైఐదేల్లా స్వాతంత్ర్య కాలంలో కూడా విద్యా, వైద్యం, ఉపాధి అందని ద్రాక్షల మారుతుందని భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో రాజ్యాంగం కల్పించిన హక్కులకై విద్యార్థులు, యువకులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్పొరేట్ మతోన్మాద నిరంకుశ కొరల్లో నలిగిపోతున్న భారతదేశాన్ని విముక్తి చేయడానికి, సకల ప్రజానీకాన్ని సమీకరించి పోరాటాలు నిర్వహించడం ద్వారా మరో నూతన సమాజ నిర్మాణానికై కదిలి పనిచేస్తామని, సమసమాజ నిర్మాణానికి పూనుకుంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. దేశం కోసం, ప్రజల కోసం సొంత ప్రయోజనాలు పక్కనపెట్టి నిస్వార్ధంగా నిజాయితీగా ప్రజల కోసం కృషి చేస్తామని హామీ ఇస్తున్నామని ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు సొంటేన. భాస్కరరావు, కూర్మారావు, ఎస్. భారత్ కుమార్, కె. భాస్కరరావు, పి. దుర్గాప్రసాద్, ఎం. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే క్షయ వ్యాధిని తరిమికొట్టగలం



**విజయనగరం:** ప్రజల భాగస్వామ్యంతోనే క్షయ వ్యాధి రహిత సమాజ స్థాపన సాధ్యపడుతుందని జిల్లా టీబీ కంట్రోల్ అధికారి డా. రామేశ్వరి ప్రభు పేర్కొన్నారు. జిల్లా ప్రజల్లో వ్యాధిపై అవగాహన కల్పిస్తూ, పలు విధాలుగా చర్యలు చేపట్టామని తెలిపారు. పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు తదితర చోట్ల ప్రత్యేక శిబిరాలు నిర్వహించి క్షయ వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజల్లో విరివిగా అవగాహన కల్పించామని చెప్పారు. వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక సర్వేలు నిర్వహించటం ద్వారా ఉత్తమ సేవలందించారని తెలిపారు. మార్చి 24 - ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించబోయే కార్యక్రమాల గురించి గురువారం స్థానిక టీబీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరించారు.

కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి 2025 నాటికి క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. తీసుకుంటున్న చర్యల ఫలితంగా జిల్లాలో టీబీ కేసులు తగ్గుముఖం పడుతున్నాయన్నారు. 2023 జనవరి నుంచి ఫిబ్రవరి వరకు గణంకాలను చూసినట్లయితే కేవలం 676 కేసులు మాత్రమే నమోదయ్యాయని, జిల్లాలో గత నాలుగేళ్ల నుంచి క్షయ వ్యాధి 20 శాతం మేర తగ్గిందని వెల్లడించారు. వ్యాధి నివారణకు సంబంధించి ప్రతి పీహెచ్సీ పరిధిలో ఒక నోడల్ అధికారిని, అవసరమైన మేరకు మందులను అందుబాటులో ఉంచామని చెప్పారు. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లాలో 1764 కేసులు నమోదవ్వగా అందులో 90 వరకు మొండి క్షయ కేసులున్నాయని చెప్పారు. క్షయ వ్యాధి గ్రస్తుల్లో మనోధైర్యం నింపుతూ వారికి పూర్తిస్థాయిలో అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామని వివరించారు. 64 మంది నిక్షయ మిత్రల సహాయంతో 518 మంది క్షయ వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకున్నామని వారికి ఎప్పటికప్పుడు మందులు, ఉచిత ఆహార కిట్లను అందజేస్తున్నామని డా. రామేశ్వరి ప్రభు తెలిపారు.

**సంతపేటలో ప్రత్యేక కార్యక్రమాలు, నగరంలో ర్యాలీ**

ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం పట్టణంలో అవగాహన ర్యాలీతో పాటు సంతపేట యూపీహెచ్సీలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు టీబీ కంట్రోల్ అధికారి డా. రామేశ్వరి ప్రభు తెలిపారు. ర్యాలీలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం సంతపేట యూపీహెచ్సీలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. జిల్లాలోని ఉత్తమ సేవలందించిన సిబ్బందికి, వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకొని సహాయ, సహకారాలు అందిస్తున్న నిక్షయ మిత్రలకు ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రశంసా పత్రాలు అందజేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

జిల్లా క్షయ నివారణ విభాగ జిల్లా కో-ఆర్డినేటర్ కుమార్, వైద్యులు, టీబీ ఆసుపత్రి సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో 'సేవ్ జర్నలిజం'




**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** తమ సమస్యలు పరిష్కారంతో పాటు పాత్రికేయులపై జరుగుతున్న దాడులను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా జర్నలిస్టులు నినదించారు. ఇండియన్ జర్నలిస్టు యూనియన్(ఐజేయూ) పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు(ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం కార్యక్రమాన్ని పట్టణంలో గురువారం నిర్వహించారు. ముందుగా కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఆనంద్ కు వినతి పత్రం అందజేశారు. జర్నలిజాన్ని కాపాడాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, గుర్తింపు కలిగిన జర్నలిస్టు సంఘాల ప్రతినిధులను ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. హెల్త్ ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సమస్యలపై సానుకూలంగా స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆనంద్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ గంగి శ్రీనివాసరావు, ఏపీయూడబ్ల్యూజే పార్వతీపురం మన్యం జిల్లా కన్వీనర్ ఏ కిషోర్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినం. (మార్చి 24)

ప్రతి సంవత్సరం మార్చి 24 వ తేదీని ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినం గా పాటిస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ప్రచార కార్యక్రమాలను వివిధ ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థల సహకారంతో నిర్వహిస్తుంది. 1882 మార్చి 24 డాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధిని కలిగించే బాక్టీరియా మైక్రో బాక్టీరియమ్ ట్యు బర్క్యులోసిస్ ను కనుగొని ప్రకటించారు. ఆ తరువాత వందెళ్లకు 1982 లో మార్చి 24 వ తేదీన ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. క్షయ వ్యాధి గాలి ద్వారా వ్యాపించే అంటువ్యాధి. నిజానికి ప్రపంచం మొత్తం మీద మూడోవంతు మంది




ప్రజలు క్షయవ్యాధి క్రిములు సోకినవారున్నారు. కానీ వారిలో పది మందికి ఒకరు మాత్రమే వ్యాధిగ్రస్తులు అవుతున్నారు. క్షయ క్రిములు క్రియాశీలకంగా ఉన్న వారిలో ఆ రోగ లక్షణాలు చాలాకాలం ప్రస్ఫుటంగా కనిపించకపోవడం, దానివల్ల వారికి రోగ నిర్ధారణ, చికిత్స జరగక పోవడం వల్ల ఇతరులకు వ్యాపిస్తుంది. క్షయ వ్యాధికి అరు నెలల పాటు నిబద్ధతతో చికిత్స తీసుకుంటే ఆ వ్యాధిని నయం చేసుకోవచ్చు. అలా కాకుండా ఆ చికిత్స ను అర్ధంతరంగా ఆపితే తిరిగి క్షయ వ్యాధి అత్యంత తీవ్ర స్థాయిలో తన ప్రభావం చూపుతుంది. ప్రభుత్వ జాతీయ క్షయ నియంత్రణ కార్యక్రమం 1997 లో ప్రవేశపెట్టింది. దాని ద్వారా డాట్స్ పద్ధతి లో క్షయ రోగులకు వైద్య సేవలందిస్తున్నారు. 2006 లో ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన మేరకు సాప్ట్ టి బి కార్యక్రమం ద్వారా ఎచ్.ఐ.వి సోకిన క్షయ రోగులు, మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ టి బి మొదలైన వాటి పట్ల ప్రత్యేక దృష్టి సారించింది.

డా. జె.వి.ప్రమోద్ కుమార్
పైడిమెట్ట, 9490833108.

# అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఇటీవల కురిసిన అకాల వర్షానికి పార్వతిపురం మన్యం జిల్లాలో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. గురువారం ఆ పార్టీ జిల్లా నాయకులు గొర్లి చంటి, వంగల దాలినాయుడు తదితరులు జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఆర్. శ్రీనివాసరావును కలిసి జిల్లాలో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలు, నష్టపోయిన రైతుల విషయమై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షం కురియం వల్ల, వీచిన గాలులకు మొక్కజొన్న అరటి, బొప్పాయిలతో పాటుఆకుకూరలు ,కాయగూరలు తదితర పంటలకు అపార నష్టం వాటిలిందన్నారు. కాబట్టి ఆయా గ్రామాల్లో నష్టపోయిన పంటలు విషయమై సర్వే నిర్వహించి రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో నిర్వహించిన పంట నష్టం సర్వే జాబితాలను ఆర్బికేల్లో, గ్రామ, వార్డు సచివాలయాల్లో డిస్ప్లే చేయాలన్నారు. రైతులకు నష్టం లేకుండా పరిహారము అందజేయాలన్నారు. ఈ సందర్భంగా ఎడి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాల్లో వ్యవసాయ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని, ఈ నెలాఖరు వరకు గడువందన్నారు. జాబితాలను ఆర్బికేల్లో ఉంచడం జరుగుతుందని, పంట నష్టం వాటిల్లిన వాళ్లు తమ వివరాలను అందజేయాలన్నారు ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

# 24న కవిత ఈడి విచారణ లిస్టయిన కేసుల్లో లేదా?



**న్యూఢిల్లీ:** కల్వకుంట్ల కవితకు ఎదురుచూపులు తప్పేట్లులేదు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఈడీ తనకు నోటీసులు ఇవ్వటాన్ని చాలెంజ్ చేస్తు కవిత సుప్రింకోర్టులో పిటీషన్ వేసిన సంగతి తెలిసిందే. మహిళగా తనకున్న ప్రత్యేక హక్కుల కారణంగా ఈడీ తనను తనింట్లోనే విచారించాలనేది మొదటి పాయింట్. రెండో పాయింట్ ఏమిటంటే తనపై ఈడీ ఎలాంటి తీవ్రమైన చర్యలు తీసుకోకూడదని. ఈ రెండుపాయింట్లపై కవిత దాఖలు చేసిన కేసును ఈనెల 24వ తేదీన విచారించాలి.అయితే మరికొద్దిరోజులు విచారణ వాయిదపడటం ఖాయమని తాజా సమాచారం.

24వ తేదీన విచారించేందుకు లిస్టయిన కేసుల్లో కవిత దాఖలుచేసిన పిటీషన్ లేదట. 27వ తేదీన కానీ లేదా ఆ తర్వాత కానీ విచారణకు లిస్టయ్యే కేసుల జాబితాలో కవిత కేసుకు నెంబర్ వస్తుందని సుప్రింకోర్టు వర్గాల సమాచారం. అంటే తన పిటీషన్ను ఎంత తొందరగా విచారించాలని కవిత కోరకుంటున్నారో విచారణ అంత ఆలస్యమవుతున్నట్లు అర్ధమవుతోంది. మొన్నటి 20వ తేదీ విచారణకు ముందే తన కేసును అత్యవసరంగా విచారించాలని కవిత సుప్రింకోర్టులో పిటీషన్ వేశారు. అయితే సుప్రింకోర్టు కేసు విచారణకు అంత తొందర అవసరం లేదని 24వ తేదీకి వాయిదావేసింది. ఆ కేసే విచారణకు వచ్చేందుకు మరికొద్దిరోజులు పట్టవచ్చని తాజా కబురు. మొన్ననే కవితను ప్రశ్నించిన ఈడీ అధికారులు మళ్ళీ ఎప్పుడు విచారించేది కవితకు చెప్పలేదు. అంటే విచారణకు ఈడీ కవితను ఎప్పుడు రమ్మంటే అప్పుడు రావాల్సిందే అన్నట్లుగా ఉంది వ్యవహారం. ఈడీ దూకుడుకు సుప్రింకోర్టులో పిటీషన్ ద్వారా అడ్డుకట్టవేయాలన్న కవిత ప్రయత్నాలు ముందుకు వెళ్ళటంలేదు. ఈడీ దూకుడును అడ్డుకోవాలంటే న్యాయపోరాటం తప్ప కవితకు వేరేదారి కూడా లేదు. ఈ నేపథ్యంలోనే కవిత న్యాయస్థానాన్ని మాత్రమే నమ్ముకున్నారు. కవిత పిటీషన్లో వ్యాలిడిటీ ఉంటే అంటే అంత అర్జంటుగా విచారించాలని సుప్రింకోర్టుకు అనిపిస్తే అప్పుడే విచారణకు స్వీకరించేదే అనటంలో సందేహంలేదు. అత్యవసరం కాదని అనుకోబట్టే 24కి వాయిదావేసింది. మళ్ళీ ఇపుడు మరికొద్దిరోజులు వెయిట్ చేయక తప్పదని అర్ధమవుతోంది. ఈలోగా ఈడీ ఏమి చేస్తుందో అనే టెన్షన్ కవితలో పెరిగిపోతోంది.


Flu Alert

**H3N2 ఇన్ఫ్లూయెంజా**



- కోవిడ్-19లాగా ఉంటుంది.
- ప్రస్తుతం ఇండియాలో ఎక్కువగా ఉంది.

ఇన్ఫ్లూయంజా-ఎ సబ్టైప్ H3N2

లక్షణాలు

- గొంతునొప్పి
- జ్వరం 3-5 రోజులు
- దగ్గు 3 వారాలు
- ఆయాసం (కొద్దిమందిలో)
- చలి, వాంతులు, ముక్కుకారడం, తుమ్ములు



తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయవలసినవి :

- హ్యాండ్వాష్
- ఫేస్మాస్క్
- గుంపులకు దూరంగా ఉండాలి.
- తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేయి అడ్డం పెట్టుకోవాలి
- ఎక్కువ నీరు తాగాలి.
- జ్వరం, ఒళ్ళు నొప్పులు ఉంటే పారాసెట్మాల్ ట్యాబ్లెట్లు వేసుకోవాలి.






చేయకూడనివి

- షేక్హ్యాండ్ ఇవ్వరాదు.
- పబ్లిక్లో ఉమ్మివేయరాదు.
- యాంటిబయాటిక్స్ & మెడిసిన్

డాక్టర్ని సంప్రదించిన తర్వాత తీసుకోవాలి.

జాగ్రత్తలు తీసుకుందాం... ఆరోగ్యంగా ఉందాం...

జనవిజ్ఞాన వేదిక (ఆం.ప్ర) - ప్రొద్దుటూరు
ఫోన్స్:9705432038, 7000164898, 8885834586

# ఏప్రిల్ 5న ఢిల్లీలో సీఐటీయూ ధర్నా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న లక్షలాది మంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులతో ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున విశాఖ కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ విజ్ఞప్తి చేసారు.

గురువారం జగదాంబ వద్ద గల సిఐటియు జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం అధ్యక్షులు కె.ఎం.శ్రీనివాస్,

ఉపాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, కె.ఎం.కుమార్ మంగళం, పి.మణి, కార్యదర్శి బి.జగన్‌లతో కలిసి జరిపారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.

ఈ సందర్భంగా ఆర్‌కెఎస్‌వి కుమార్ మాట్లాడుతూ అత్యంత ధనవంతుల్కైన ఆదానీ, అంబానీ వంటి వారి సేవలో మోడీ ప్రభుత్వం మునిగి తేలుతోందని, కార్మికులను యజమానులకు బానిసలు చేసే విధంగా కార్మిక చట్టాల్లో మార్పులు చేసి లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని,




ప్రభుత్వరంగ సంస్థలను నాశనం చేస్తోందని, కార్మికుల నియామకాలు, తొలగింపులను యజమానుల ఇష్టా రాజ్యం చేసిందని, సమ్మె, యూనియన్, కనీస వేతనం, పని గంటలు, ఇపిఎఫ్, ఇఎస్ఐ తదితర కార్మిక హక్కులపై దాడి చేస్తోందని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు, కనీస పెన్షన్ నెలకు రూ 10 వేలు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, టైమ్‌స్కేల్, డైలీవేజ్, గౌరవ వేతన తదితర కార్మికుల పర్మినెంట్, అందరికీ సామాజిక భద్రత తదితర కోర్కెలపై కార్మికవర్గం పోరాడుతున్నా మోడీ ప్రభుత్వం పెడచెవినపెడుతోందన్నారు. మరోవైపు ఈపిఎస్ ఉద్యోగులు పోరాడుతుంటే దానిని సహించలేక ఉక్కుపాదం మోపుతామని బెదిరింపులకు దిగుతోందని. మరోవైపు దేశ సంపదను కార్పొరేట్లకు నేషనల్ మోనటైజేషన్ పైపులైన్ పేరుతో దోచుపెడుతుందన్నారు.

రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని నల్ల చట్టాలను తీసుకువచ్చింది. కానీ రెండేళ్ల పాటు రైతులు ఢిల్లీలో మిలిటెంట్ పోరాటం చేయడంతో దానిని రద్దు చేసింది. కానీ రైతుల భూములను కాజేసి కార్పొరేట్‌లకు ఇచ్చేందుకు మోడీ ప్రభుత్వం కాచుకు కూర్చొంది. తన రైతు వ్యతిరేక విధానాలతో రైతుల ఆత్మహత్యలకు పురిగొల్పుతోంది. గత 5 సంవత్సరాల్లో 28,572 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. గ్రామీణ ఉపాధి పథకానికి తూట్లు పొడుస్తూ బడ్జెట్‌లో కేటాయింపులను రూ.30 వేల కోట్లు కోత పెట్టింది. దానితో సంవత్సరానికి 200 రోజుల పని కల్పన, కనీస వేతనం రూ. 600 లు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా పోయింది.

నేడు జి 20 సమావేశాలు భారతదేశంలో జరగబోతున్నాయి. ప్రపంచమంతా ఆర్థిక సంక్షోభం ఉన్నా భారత్ జిడిపి వృద్ధిరేటు బాగా పుంజుకుంటోందని ప్రచారం చేస్తుంది. నిరుద్యోగం, అధిక ధరలు, పేదరికం, ఆకలి మంటలు దేశాన్ని చుట్టుముట్టాయి. కుబేర కంపెనీలు కట్టే ఆదాయ పన్ను 8 శాతం తగ్గించిన మోడీ ప్రభుత్వం, ఆ భారాలను పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌లపై పన్నులు పెంచి ప్రజలపై సంవత్సరానికి మూడున్నర లక్షల కో.రూ లు భారం ప్రజలపై మోపుతోంది. ఈ ముదనష్టపు విదానాలకు వ్యతిరేకంగా సిఐటియు, ఎఐకెఎస్, వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న లక్షలాదిమందితో ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. 2024 ఎన్నికల్లో మోడీ విధానాలను ఓడిరచే విధంగా ఈ ఉద్యమం సాగుతోందన్నారు.

## శ్రీరామ హిందూ ఆధ్యాత్మిక సమాజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు అందజేత



పిఠాపురం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర ప్రదేశ్ శ్రీరామ హిందూ ఆధ్యాత్మిక సమాజ సేవా సంఘం ఆధ్వర్యంలో శోభకృత్ నామ సంవత్సర ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా సామర్లకోట పెద్ద ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు చక్రవర్తుల అనంత లక్ష్మి నారాయణ కుమార్ ఆచార్యులును సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దివి సీతారామమ్ సంఘం సభ్యుల చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందించారు అనంతరం పురస్కార గ్రహీత చేతుల మీదుగా పంచాంగం ఆవిష్కరణ జరిపించారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు విజయ జనార్ధనచార్యులు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధిలో ఆలయ అర్చకులు ముఖ్యపాత్ర పోషిస్తారని సామర్లకోట పెద్ద అంజనేయస్వామి దేవాలయ అభివృద్ధిలో అర్చకులు చేసిన కృషి ప్రశంసనీయమని అందుచేతనే వీరికి ఉగాది పురస్కారం అందించి ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీరామ్మోహన్ . సభ్యులు వాసు వెంకటేష్ అడ్వైజర్ వీరబాబు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన దేశ భక్తులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): భగత్ సింగ్, రాజ గురు, సుఖదేవ్ లు నిజమైన దేశభక్తులని కవి, రచయిత గంటేడ గౌరునాయుడు మాష్టర్ అన్నారు. ఈమేరకు గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గిరిజన సామాజిక భవనంలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల వర్ధంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా గౌరునాయుడు మాష్టర్ మాట్లాడుతూ యువత, విద్యార్థులు సామాజిక అంశాలపై స్పందించాలని కోరారు. భగత్ సింగ్ లాంటి వారి గురించి అధ్యయనం చేసేందుకు యువత ముందుకు రావాలని కోరారు. డీపీఆర్‌ఓ లోచర్ల రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక భాద్యతతో ముందుకు సాగాలని ,లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విశ్రాంత ఉపాధ్యాయులు చుక్క పారినాయుడు మాష్టారు మాట్లాడుతూ యువతను తప్పుదోవ పట్టించే సినిమా, సీరియల్స్ కు దూరంగా ఉండాలని ,మంచి పౌరులుగా ,సంఘజీవిగా ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాలక రంజిత్ కుమార్, చందు, గిరిజన నిరుద్యోగ సంఘం నాయకులు, ఆరిక ప్రభాకర్, బొండపల్లి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో ని భగత సింగ్ విగ్రహం వద్ద పలువురు ప్రజా సంఘాల నాయకులు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# కొత్త పరిమళం నాటికకు ఉత్తమ ప్రదర్శన బహుమతి





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గ వరపాలెం, పరమేశ్వరి పార్కు వద్దనున్న శ్రీ వివి రమణ రైతు భారతి లో మూడు రోజులు పాటు జరిగిన జ్యోతి సరళ స్మారక కళాపరిషత్, ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వానపు నాటిక పోటీలలో శార్వాణి గ్రామీణ గిరిజన సేవా సంఘం బోరివంక వారు ప్రదర్శించిన కొత్త పరిమళం నాటిక ఉత్తమ ప్రదర్శన బహుమతిని గెలుపొందింది. ద్వితీయ కొత్త మా ప్రదర్శనగా గుంటూరు అమృత లహరి థియేటర్ ఆర్ట్స్ నాన్న నేను వచ్చేస్తా నాటిక, తృతీయ ఉత్తమ ప్రదర్శన బహుమతి విశాఖ నటరాజ్ ఆర్ట్స్ క్రియేషన్స్ వారి లాస్ట్ జడ్జిమెంట్ నాటికలు దక్కించుకున్నాయి. కొప్పోలు పండు క్రియేషన్స్ వారు ప్రదర్శించిన పక్కింటి మొగుడు నాటిక జూరీ అవార్డు దక్కించుకుంది. అంతేకాక పరిషత్ లో ఈ నాటిక ఆద్యంతం ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించింది. ఉత్తమ నటుడు బహుమతిని పార్థ క్రియేషన్స్ విజయవాడ వారి స్వర్ణకమలాలు నాటికలో శ్రీహర్ష పాత్రధారి కే శ్యాం ప్రసాద్, ఉత్తమ ప్రతినాయకుడిగా కొత్త పరిమళం నాటికలో రేంజర్ ఉస్మాన్ ఖాన్ పాత్రధారి బి చలం, ఉత్తమ నటి నాన్న నేను వచ్చేస్తా నాటికలో సావిత్రి పాత్రధారిని అమృత వర్షిని ఉత్తమ హాస్యనటుడు హైదరాబాద్ భూమిక థియేటర్స్ బరిబత్తుల రాజు నాటికలో మనీష్, ఉత్తమ సహాయ నటుడు నాన్ననే వచ్చేస్తా నాటికలో ఢిల్లీ అప్పారావ్ పాత్రధారి తాళ్ల భక్తుల వెంకటేశ్వరరావు, ఉత్తమ క్యారెక్టర్ యాక్టర్ నటరాజ్ ఆర్ట్స్ క్రియేషన్స్ విశాఖ లాస్ట్ జడ్జిమెంట్ నాటికలో వెంకట్రావు పాత్రధారి ఇప్పిలి ఆదినారాయణ ఉత్తమ దర్శకత్వం కొత్త పరిమళం బిఎమ్ఎస్ పట్నాయక్ సొంతం చేసుకున్నారు. ఉత్తమ ఆహారం నాన్ననే వచ్చేస్తా ఉత్తమ సంగీతం లాస్ట్ జడ్జిమెంట్ ఉత్తమ రంగాలంకరణ కొత్త పరిమళం నాటికలకు వరుసగా అమృత వర్షిని ఈ లీలా మోహన్ టీవీ రమణ అండ్ జై రామ్ దక్కించుకున్నారు. నాటికల న్యాయ నిర్ణయాలుగా దండు నాగేశ్వరరావు బొబ్బ ధవలేశ్వరం కే శేషగిరిరావు వ్యవహరించారు. ఈ నాటిక పోటీలను మాజీ మంత్రి దాడి వీరభద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పోటీలలో విద్యార్థులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకుడు, దాడి రత్నాకర్ బహుమతి ప్రధాన%శీ% చేశారు. నాటికల సందర్భంగా ప్రముఖ సీనియర్ కళాకారుడు దర్శకుడు రచయిత పిల్లా సన్యాసిరావును నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు సందర్భంగా తన సతీమణి జ్యోతిషరళ పేరున ద్వితీయ సంవత్సరం విజయవంతంగా నాటిక పోటీలు నిర్వహించిన పిసిహెచ్ నాయుడును అభినందించారు. ఇలాగే నాటక రంగాన్ని ప్రోత్సహిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నాటిక పరిషత్తు నిర్వహణకు మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, దాడి రత్నాకర్ ఇచ్చిన ప్రోత్సాహం జీవితంలో మర్చిపోలేను అన్నారు.కార్యక్రమంలో డాక్టర్ కే విష్ణుమూర్తి, కేఎం నాయుడు, శిలపరశెట్టి బాబి, బొడ్డేడ జగత్ రావు, విల్లూరి రాము, సూరిశెట్టి రమణ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వర్ధంతి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం 10 గంటలకు పార్వతీపురం, 25.వ.వార్డ్ మద్దాలవారివీధిలో (బొగ్గులువీధి)సిపిఎం పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ, పట్టణ కమిటీ సభ్యులు పాకల సన్యాసిరావు ఆధ్వర్యంలో సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వీరులను కొనియాడారు. అమరవీరులను స్మరించుకుంటూ! విప్లవం వర్ధిల్లాలి, అమరవీరుల ఆశయాలను సాధిస్తాం అని నినాదాలు ఇచ్చారు. దేశం కోసం,ప్రజలకోసం.నిస్వార్థంగా, నిజాయితీగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో గుడిపూరు కృష్ణ, లాడి వరప్రసాద్ ,శిరేల శ్రీను, బుగత కృష్ణ,కంగటి శ్రీను,బూర్లి కిరణ్ ,యడగల బుజ్జిబాబులు పాల్గొన్నారు.

## ప్రజల క్షేమం కోరుతూ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన జడ్పిటిసి రాజు



పరవాడ, (విశాఖ సమాచారమ్): ఉగాది పర్వదిన సంధర్భంగా పరవాడ మండలం ఈ బోనంగి లో వెలసిన వేంకటేశ్వర స్వామి ఆలయములో ప్రజలు సుఖ సంతోషాలతో క్షేమంగా ఉండాలని కోరుతూ బుధవారం జడ్పిటిసి పిఎస్ రాజు కుటుంబసమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గొర్లివానిపాలెం సర్పంచ్ గొర్లి అమ్మలు కుమారుడు వైకాపా నాయకులు గోపి,ఈ బోనంగి మాజీ ఉప సర్పంచ్ బుగిడి రామగోవింద్,గొర్లివానిపాలెం మాజీ సర్పంచ్ గొర్లి కనకారావు,మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పాఠశాల నిర్వహణ నిధులు విడుదల చేయాలి




పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పాఠశాల నిర్వహణ నిధులు విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డిని కోరారు. జిల్లా కలెక్టర్లతో గురు వారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని పాఠశాలలకు పాఠశాల నిర్వహణ నిధులు విడుదల చేయాల్సి ఉందని, వాటిని విడుదల చేయాలని కోరగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందిస్తూ విడుదల చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ రక్త హీనతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, మెరుగు పరుచుటకు జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. గృహ నిర్మాణాలకు మౌళిక సదుపాయాల కల్పన చేయాలని ఆయన సూచించారు. పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. స్పందన కార్యక్రమం సంతృప్తి మేరకు ఉండాలని ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంయుక్త కలెక్టర్ ఓ. ఆనంద్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి డి.మంజుల వీణ, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ గౌరి, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర రాజు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యలపై మానిటరింగ్ సెల్



విజయనగరం: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారం కోసం తమ కార్యాలయంలో మానటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్లు, జిల్లా గ్రామీణ నీటిసరఫరా పర్యవేక్షక ఇంజనీర్ బి.ఉమాశంకర్ తెలిపారు. ఈ నెల 4వ తేదీ నుంచి ఈ సెల్ అందుబాటులోకి వచ్చిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలు నుంచి రాత్రి 8 గంటలు మధ్య, 9100120711 నెంబరుకు ఫోన్ చేసి, త్రాగునీటి సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు.

# బిల్కిస్ బానో కేసు విచారణకు ప్రత్యేక ధర్మాసనం




న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బిల్కిస్ బానో కేసు లో దోషులను గడువుకు ముందే విడుదల చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు బుధవారంనాడు సంచలన నిర్ణయం తీసుకుంది. కేసు విచారణకు ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేసేందుకు అత్యున్నత న్యాయస్థానం అంగీకరించింది. 2000 గుజరాత్ అల్లర్లలో సామూహిక అత్యాచారానికి గురై, ఏడుగురు కుటుంబ సభ్యులను కోల్పోయిన బిల్కిస్ బానో సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ వేశారు. అత్యాచార కేసులో 11 మంది దోషులను గడువుకు ముందే బీజేపీ సారథ్యంలోని గుజరాత్ ప్రభుత్వం గత ఏడాది ఆగస్టు 15న విడుదల చేసింది. ఈ నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో బిల్కిస్ బానో సవాలు చేశారు.

సుప్రీంకోర్టు నిర్దేశించిన చట్టపరమైన విధివిధానాలను రాష్ట్ర ప్రభుత్వ పూర్తికా నిర్లక్ష్యం చేసి, యాంత్రికంగా దోషుల విడుదలకు ఆదేశాలిచ్చిందని తన పిటిషన్‌లో బిల్కిస్‌బానో కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. యావజ్జీవ శిక్ష పడిన దోషులను ముందస్తుగా విడిచిపెట్టడం తప్పుడు సంకేతాలకు తావిచ్చిందని అన్నారు.

గోద్రా రైలును ఆందోళనకారులు తగులబెట్టిన అనంతరం చెలరేగిన అల్లర్లలో బిల్కిస్ బానో అత్యాచారానికి గురైంది. అప్పట్లో 21 ఏళ్ల వయస్సున్న ఆమె ఐదు నెలల గర్భవతి కూడా. బిల్కిస్ బానో కుటుంబ సభ్యులు ఏడుగురు ఊచకోతకు గురయ్యారు. వారిలో మూడేళ్ల ఆమె కూతురు కూడా ఉంది. ఈ కేసును సీబీఐ చేపట్టగా, తుదుపరి విచారణను మహారాష్ట్ర కోర్టుకు సుప్రీంకోర్టు బదిలీ చేసింది. 2008 జనవరి 21న సీబీఐ ప్రత్యేక కోర్టు ఈ కేసులో 11 మందిని దోషులుగా నిర్ధారిస్తూ, యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ తీర్పును ఆ తర్వాత ముంబై హైకోర్టు, సుప్రీంకోర్టు ధ్రువీకరించాయి. జైలులో సత్ప్రవర్తన పేరుతో గుజరాత్ ప్రభుత్వం దోషుల విడుదలకు అనుమతించడంతో గోద్రా సబ్ జైలు నుంచి గత ఏడాది ఆగస్టు 15న వీరంతా విడుదలయ్యారు.

## యువతను పెప్సీతో రైజ్ అప్ , బేబీ ! ( ఎదగండి, బాబూ ! )అని ప్రోత్సహిస్తోన్న సూపర్‌స్టార్ యష్

న్యూఢిల్లీ, (విశాఖ సమాచారమ్): మహోన్నత సంస్కృతి సృష్టికర్తగా బాటిల్‌లో నేటి యువత స్ఫూర్తిని నింపుతున్న, పెప్సీ స్థిరంగా భారతదేశపు సాంస్కృతిక ఫ్యాబ్రిక్‌లో దానిని మిళితం చేయడానికి తీవ్రంగా శ్రమిస్తుంది. తమ 125వ వార్షికోత్సవాన్ని తమ పూర్తి సరికొత్త ప్రచారం రైజ్ అప్ బేబీ !' తో వేడుక చేస్తూనే ఈ వేసవిలో మరో ప్రచారాన్ని రాకింగ్‌స్టార్ యశ్‌తో రూపొందించింది.

పెప్సీ స్ఫూర్తికి నివాళిగా, సామాజిక ధృవీకరణ కోరుకోకుండా తమకు నచ్చినట్లుగా ఉండే భారతదేశంలోని యువతకు సాధికారిత కల్పించడం లక్ష్యంగా ఈ ప్రచారం ప్రారంభించింది. ఈ సిద్ధాంతంపైనే నిర్మించబడిన ఈ టీవీసీ, వ్యక్తులుగా మనం విభిన్న గొంతుకలతో ఎలా చుట్టుముట్టబడతామో చూపిస్తుంది. విభిన్న రకాల వ్యక్తులు, విభిన్న రకాలుగా మనం ఏం చేయాలి, ఎలా ఉండాలి మరియు ఎవరితో తిరగాలి లాంటివి చెబుతుంటారు. మనం వారిని వినడం మొదలుపెడితే, మనల్ని వారు పూర్తి నియంత్రణలోకి తీసుకోవడం మాత్రమే కాదు మనల్ని ముంచేస్తారు. ఈ అణచివేయలేని పెప్సీ కుర్రాడి వ్యక్తిత్వంను ప్రదర్శిస్తూ, తన చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరినీ ఈ గొంతుకలకు సవాల్ విసరమని ప్రోత్సహిస్తారు, తమ హృదయాన్ని అనుసరిస్తూనే, రైజ్ అప్ బేబీ ! (ఎదగండి బాబూ!)అని పిలుపునిస్తారు.

ఈ నూతన ప్రచారం గురించి పెప్సీ కో ఇండియా , పెప్సీ కోలా, కేటగిరీ లీడ్, సౌమ్య రాథోర్ మాట్లాడుతూ " యష్‌తో మేము చేతులు కలిపిన దగ్గర నుంచి మేము అందుకుంటున్న స్పందన అపూర్వం. ఈ చారిత్రాత్మక భాగస్వామ్యంను దేశం అభిమానించింది. మేము వాగ్దానం చేసినట్లుగా, యశ్ నటించిన బ్లాక్‌బస్టర్ చిత్రంతో తిరిగివచ్చాము. మా పూర్తి సరికొత్త ప్రచారాన్ని ఇది ప్రదర్శిస్తుంది. అతని అసాధారణ శైలిలో ఈ నూతన స్థానాన్ని ఆయన వివరిస్తారు. స్వీయ వ్యక్తీకరణ, ఆత్మవిశ్వాసం, స్వీయ నమ్మకాలతో యువతకు సాధికారితతో ఉండాలని పిలుపునిస్తారు. ఈ తరాన్ని ఆపడం ఎవరి తరమూ కాదు మరియు వారిపై ఎలాంటి శక్తులూ పని చేయవనే వాస్తవాన్ని ఈ టీవీసీ ప్రతిధ్వనిస్తుంది!" అని అన్నారు.

ఈ నూతన ప్రచారం పట్ల తన ఆనందాన్ని పెప్సీ బ్రాండ్ అంబాసిడర్, సూపర్‌స్టార్ యష్ వెల్లడిస్తూ " ఈ చిత్రం నాకు వ్యక్తిగతంగా బాగా నచ్చింది.

# ఒమేగా 3 లోపం ఉంటే గుండె సమస్యలు వస్తాయా..



ఇమ్యూనిటీ వ్యవస్థ, పల్మనరీ, కార్డియోవాస్కులర్, ఎండోక్రైన్ వ్యవస్థలు ఇవన్నీ కూడా సరిగ్గా పనిచేసేందుకు ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ చాలా అవసరం. ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి ఎన్నో విటమిన్స్, మినరల్స్, ఇతర పోషకాలు అవసరం. అయితే, వీటన్నింటిని మనం తీసుకునే ఆహారం ద్వారా పొందడం సాధ్యం కాదు. దీంతో శరీరానికి విటమిన్ల లోపం, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి.

**ఒమేగా 3 ఎందుకంత ముఖ్యం..** ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ రక్తం గడ్డకట్టేందుకు, మీ రక్తాన్ని పంప్ చేసే ధమని గోడల సంకోచం, సడలింపు కోసం హార్మోన్లని సృష్టించడానికి బాడీకి అవసరం. ఒమేగా 3లో కనిపించే EPA, DHA మీ శరీరానికి, చర్మ ఆరోగ్యాన్ని, దృష్టికి కూడా సాయపడతాయి. అయితే, ఎప్పుడైతే బాడీలో ఒమేగా 3 లోపం తక్కువ అవుతుందో అప్పుడు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి.

**కంటి సమస్యలు..?** ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. కళ్ళు డ్రైగా మారకుండా కన్నీటిని ఉత్పత్తి చేస్తాయి. అందుకే కంటి సమస్యలు ఉన్నప్పుడు చాలా మంది ఒమేగా 3 సప్లిమెంట్స్ కూడా ఇస్తారు. ఈ విటమిన్ లోపం ఉన్నప్పుడు కళ్ళు సరిగ్గా కనిపించకపోవడం, డ్రైగా మారడం జరుగుతుంది.

కళ్ళు డ్రైగా మారి ఇబ్బందిగా అనిపిస్తే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ లోపం ఉందనుకోవచ్చు.

**కీళ్ళ నొప్పులు..** ఒమేగా 3 లోపం ఉంటే ఎక్కువగా జాయింట్ పెయిన్స్ కూడా ఉంటాయి. అయితే ఇది కొన్ని సార్లు రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి వాటి వల్ల కూడా రావొచ్చు. సమస్య ఏంటనేది తెలుసుకోవడం చాలా ముఖ్యం. అయితే, ఆర్థరైటిస్ ఉన్నవారికి ఒమేగా 3 లోపం సరిగ్గా ఉంటే వారిని కీళ్ళనొప్పులు అంతగా ఇబ్బంది పెట్టవు.

**షుగర్ ఉన్నవారు ఈ బ్రేక్‌ఫాస్ట్ తింటే చాలా మంచిది?**

**స్కిన్ ప్రాబ్లమ్స్..** ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ మీ స్కిన్ ఆరోగ్యకరమైన పోషకాలను గ్రహించి హానికర వ్యర్థాలను వదిలించుకోవడానికి సాయపడతాయి. ఈ హెల్దీ ఫ్యాట్ లోపిస్తే చర్మం పొడిబారడంతో పాటు చర్మంపై దద్దుర్లు కూడా వస్తాయి. దీంతో పాటు దురద, స్కిన్ పెచ్చుల్లా ఊడిపోవడం జరుగుతుంది.

ఇక గోర్ల సమస్యలు కూడా ఉంటాయి. గోర్లు డ్రైగా మారి విరిగిపోవడం ఈ విటమిన్ లోప లక్షణం అని చెప్పొచ్చు. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ మీ నెయిల్స్‌కి చాలా ముఖ్యం.

**జుట్టు రాలడం..** జుట్టు అనేక కారణాలు రాలుతుంటుంది. అందులో ఒకటి ఒమేగా 3 లోపం. మీ జుట్టుకి బలాన్ని అందించడంలో ఒమేగా 3 చాలా అవసరం. ఈ పోషకాహార లోపం చర్మ, జుట్టు సమస్యలకి కారణమవుతుంది.

**అలసట..** ప్రతి చిన్న విషయానికి అలసిపోతుంటే మీకు ఈ విటమిన్ లోపం ఉందని అనుకోవచ్చు. దీని వల్ల మీ ఏకాగ్రత ఉండదు. త్వరగా అలసిపోతుంటారు. అలాంటి సమయంలో మీకు ఈ లోపం ఉందేమో చెక్ చేసుకోవాల్సి ఉంటుంది.

**గుండె ఆరోగ్యం..** ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అనేవి మీ గుండెకి చాలా మంచివి. నిపుణుల ప్రకారం, ఒమేగా 3 లేకపోవడం వల్ల గుండె సమస్యలు, స్ట్రోక్స్ వచ్చే అవకాశం ఉంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ మీ బాడీలోని ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను తగ్గిస్తాయి.

**ఏ ఫుడ్ తినాలంటే..** శరీరం దానంతట అదే ఒమేగా 3ని తయారు చేయదు. అందుకే కొన్ని ఫుడ్స్‌ని తీసుకోవాలి.

వెజిటేబుల్ ఆయిల్స్, అవిసెలు, హెంప్ సీడ్స్, చియా సీడ్స్, బచ్చలి కూర, వాల్ నట్స్, సాల్మన్, సార్డినెస్, హెర్రిగ్ వంటి ఆయిలీ ఫిష్, వీటితో పాటు షెల్‌ఫిష్.

**వీటితో పాటు..** అయితే మీకు లోపం ఎక్కువగా ఉంటే మిమ్మల్ని పరీక్షించిన డాక్టర్స్ మీ పరిస్థితిని బట్టి ఒమేగా 3 సప్లిమెంట్స్‌ని కూడా సజెస్ట్ చేస్తారు. అందుకే, ఏదైనా సమస్యగా ఉన్నప్పుడు వెంటనే డాక్టర్‌ని కలవడం ఉత్తమం.

# ఈ ఫుడ్ కాంబినేషన్ తింటే.. హెల్తీగా ఉంటారు..!



మన శరీరం యాక్టివ్‌గా, హెల్తీగా ఉండటానికి మనం తీసుకునే ఆహారం, డ్రింక్స్ విషయంలో శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మనం ఈ రోజు తీసుకునే ఆహారంపైనే .. ఫ్యూచర్‌లో మన ఆరోగ్యం ఆధార పడి ఉంటుంది. మన డైట్‌లో పోషకాహారం తీసుకోవడం చాలా అవసరం. వీటి ద్వారానే మన శరీర పనితీరుకు కావలసిన పోషకాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ఫుడ్ కాంబినేషన్స్ తీసుకుంటే.. శరీరం వాటిలోని పోషకాలను ఎక్కువ శాతం గ్రహిస్తుంది. మన ఆరోగ్యానికి మేలు చేసే.. బెస్ట్ ఫుడ్ కాంబినేషన్స్ వివరిస్తూ ప్రముఖ పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో షేర్ చేశారు. కొన్ని ఫుడ్ కాంబినేషన్స్ వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందవని లవ్‌నీత్ బాత్రా అన్నారు. హెల్తీ కాంబినేషన్స్ మన శరీరం విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు బాగా గ్రహించుకునేలా సహాయపడతాయి. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి ఏ ఆహారం తీసుకోవాలో తెలుసుకోవాలి.

**అరటి పండు, పెరుగు..** అరటిపండు, పెరుగు కలిపి తింటే.. ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా అన్నారు. శరీరానికి అవసరమైన ప్రీబయోటిక్స్, ప్రోబయోటిక్స్ అందుతాయి. అరటిపండ్లలో లభించే పొటాషియం, పెరుగులో అధికంగా ఉండే ప్రొటీన్ కండరాల నిర్మాణానికి సహాయపడతాయి. అరటిపండ్లలో ఇన్యులిన్ ఉంటుంది, ఇది ఒక రకమైన ప్రీబయోటిక్.. గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. పెరుగు తింటే.. శరీరానికి కాల్షియం గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది. కాల్షియం ఎముకలను దృఢంగా ఉంచుతుంది.

**పుట్టగొడుగులు, నువ్వులు..** పుట్టగొడుగలలో విటమిన్ D పుష్కలంగా ఉంటుంది, నువ్వులలో కాల్షియం అధికంగా ఉంటుంది. ఈ విటమిన్, మినరల్ కాంబినేషన్ ఎముకల ఆరోగ్యాన్ని కాపాడతాయి. విటమిన్ డీ మీరు తీసుకునే ఆహారం, సప్లిమెంట్స్ నుంచి కాల్షియం ఎక్కువగా రిలీజ్ అయ్యేలా చూస్తుంది. ఈ కాబినేషన్ తీసుకుంటే.. పేగులు కాల్షియంను ఎక్కువగా గ్రహిస్తాయి.

**ఆకుకూరలు, నిమ్మ..** ఆకుకూరల్లో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది, నిమ్మలో విటమిన్ సీ ఎక్కువగా దొరుకుతుంది. శరీరం నాన్-హీమ్ ఐరన్, మొక్కల ఆధారిత ఐరన్‌ను గ్రహించడానికి విటమిన్ సీ అవసరం. విటమిన్ సీ శరీరం గ్రహించుకునే విధంగా ఐరన్‌ను విచ్ఛిన్నం చేస్తుంది.

**ఆలివ్ ఆయిల్, పాలకూర..** ఆలివ్ ఆయిల్‌లో హెల్తీ ఫ్యాట్స్ ఉంటాయి, పాలకూరలో విటమిన్ ఏ పుష్కలంగా ఉంటాయి. పాలకూర పోషకాలు స్టోర్ హౌస్ అని చాలా మందికి తెలుసు. అయితే పాలకూరలోని పోషకాలు శరీరం గ్రహించుకోవడానికి.. దానిలో కొంత ఆలివ్ ఆయిల్ యాడ్ చేయండి. ఇలా చేస్తే శరీరంలోని ఫోటోకెమికల్ శోషణ పెరుగుతుంది.

**బాదం, ఆరెంజ్..** బాదంలో విటమిన్ A పుష్కలంగా ఉంటుంది, ఆరెంజ్‌లో విటమిన్ C మెండుగా ఉంటుంది. ఈ రెండు విటమిన్లు ఇమ్యూనిటీని పెంచుతాయి. ఈ డైట్‌లో ఈ కాంబినేషన్ యాడ్ చేసుకుంటే.. మీ చర్మంలో యాంటీఆక్సిడెంట్ అమ్యూనిషన్ సామర్థ్యం పెరుగుతుంది. ఇది ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. విటమిన్ A ఎర్ర రక్తకణాలు ఏర్పడటానికి సహాయపడతాయి. విటమిన్ సీ గాయలు త్వరగా తగ్గడానికి తోడ్పడతాయి.

# ఈ యోగాసనాలు వేస్తే.. ప్రశాంతంగా నిద్రపడుతుంది..!



నిద్ర ప్రశాంతంగా పడితేనే.. మన అలసట అంతా తీరి, తిరిగి యాక్టివ్ అవుతాం. మనం రోజంతా ఉత్సహాంగా ఉంటాం. మన పనిలో, ఆలోచనల్లో క్లారిటీ ఉంటుంది. నిద్రలో మన శరీరంలోని టాక్సిన్స్ బయటకు వెళ్తాయి. అదే సమయంలో మన శరీరంలోని పదార్థాలను సమతుల్యం చేస్తుంది. అనారోగ్యకరమైన జీవనశైలి, పని ఒత్తిడి, చెడు ఆహార అలవాట్ల కారణంగా ఈ మధ్య కాలంలో చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారని ఫిట్‌నెస్ గురు మిక్కీ మెహతా అన్నారు. దీని కారణంగా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. తగినంత నిద్ర లేకపోవడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యంపైనా ప్రభావం పడుతుంది. మనం ఆరోగ్యంగా ఉండటానికి, ప్రతిరోజూ 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమని నేషనల్ స్లీప్ ఫౌండేషన్ మార్గదర్శకాలు విడుదల చేసింది. ప్రశాంతమైన నిద్రకు సహాయపడే యోగాసనాల అన్నారు.

**బాలాసనం..** బాలాసనం ఛాతీలో ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. వెన్నెముకను సడలిస్తుంది, భుజాలు చేతుల్లో ఒత్తిడిని తగ్గిస్తుంది. బాలాసనం స్ట్రెస్‌ను తగ్గించి నిద్ర ప్రశాంతంగా పట్టేలా చేస్తుంది.

**ఎలా వేయాలి..?** బాలాసనం వేయడానికి ముందుగా బోర్లా పడుకుని... మోకాలు, కుడి చేతిని పక్కకు మడిచిపెట్టాలి. ఎడమ కాలు, ఎడమ చేయి కిందికి తిన్నగా ఉంచేసి రిలాక్స్ అవుతున్నట్లు పడుకోవాలి. ఈ ఆసనం రోజూ నిద్రపోయే ముందు వేస్తే.. మీరు ప్రశాంతంగా నిద్రపోవచ్చు.

**శవాసనం..** శవాసనం నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. జీర్ణ, రోగనిరోధక వ్యవస్థలకు మేలు చేస్తుంది. ఒత్తిడి, తలనొప్పి, అలసట, ఆందోళనను తగ్గిస్తుంది. రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది.

**ఎలావేయాలి..?** యోగా మ్యాట్‌పై కాళ్లు, చేతులు చాపి వెల్లకిలా పడుకోవాలి. శరీరాన్ని పూర్తి రెస్ట్ పొజిషన్‌లో ఉంచాలి. శ్వాస మీద ధ్యాస ఉంచాలి. ఎలాంటి ఆలోచనలనూ మనసులోకి రానీయకుండా ఓ రెండు మూడు నిమిషాలు ఈ స్థితిలో ఉండి చూడండి. ఈ ఆసనం రోజూ వేస్తే.. నిద్రలేమి సమస్య దూరం అవుతుంది.

**పాదహస్తాసనం..** పాదహస్తాసనం, స్టాండింగ్ ఫార్వర్డ్ బెండ్ భంగిమ జీర్ణ అవయవాలను మసాజ్ చేస్తుంది. అపానవాయువు, మలబద్ధకం, అజీర్ణాన్ని తగ్గిస్తుంది, జీవక్రియను మెరుగుపరుస్తుంది. ముక్కు, గొంతు సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది.

**ఇలా వేయండి..** ఈ ఆసనం వేయడాని ముందుగా నిటారుగా నిలబడండి. ఆ తర్వాత మెల్లగా చేతులను పైకి లేపి గాలిని నెమ్మదిగా వదిలేస్తూ నడుమును వంచుతూ రెండు చేతులతో రెండు కాళ్ల మునివేళ్లను తాకాలి. అలా 10-30 సెకన్ల పాటు ఉండాలి. ఆ తర్వాత సాధారణ స్థితికి రావాలి.

**బద్ధ కోణాసనం..** బద్ధకోణాసనం తొడలు, గజ్జలు, మోకాళ్ల వశ్యతను మెరుగుపరుస్తుంది. పీరియడ్స్ క్రమంగా వచ్చేలా చేస్తుంది, జీర్ణ సమస్యలను నయం చేస్తుంది.

**ఎలా వేయాలి..** సీతాకోక చిలుక రెక్కలు ఆడించినట్టుగా రెండు అరికాళ్లను వేగంగా ఆడించాల్సి ఉంటుందీ ఆసనంలో.

**ఉత్తానాసనం..** ముందుగా నిటారుగా నిలబడాలి. ఇప్పుడు చేతులను కిందకు దించుతూ, మోకాళ్లను వంచకుండా నేలను తాకించాలి. తలనూ మోకాళ్ల వరకు తీసుకురావాలి.

# గ్రీన్ టీకి బదులు ఈ రెడ్ టీ తాగి చూడండి



టీ తాగడానికి ఎవరు ఇష్టపడరు చెప్పండి? మిల్క్ టీ, బ్లాక్ టీ మరియు గ్రీన్ టీ నుండి, ప్రతి రకం టీకి దాని అభిమానులు ఉంటారు. కానీ ఈ రోజు మనం రెడ్ టీ గురించి మాట్లాడబోతున్నాం. అంతే కాకుండా అన్ని రకాల టీలు కూడా విఫలమవుతాయి.

ఈ టీ రుచికరమైనది మరియు అద్భుతమైన ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది సాధారణ టీకి బదులుగా ప్రతిరోజూ త్రాగవచ్చు.

రెడ్ టీ యొక్క ప్రయోజనాలు అస్పలత్స్ లీనిరిస్ అనే చిన్న మొక్క ఆకుల నుండి రెడ్ టీని తయారు చేస్తారు. ఇది హెర్బల్ టీ, దీనిని రూయిబోస్ టీ అని కూడా అంటారు.

ప్రయోజనాలు మరియు దుష్ప్రభావాలు కూడా మనం టీ త్రాగే క్వాంటిటీ మరియు పద్ధతిపై ఆధారపడి ఉంటాయి. కొన్ని రకాల టీలు శరీరానికి చాలా మేలు చేస్తాయి. ముఖ్యంగా గ్రీన్ టీ, లెమన్ టీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇది శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగించడం, శరీరంలోని కొవ్వును కరిగించడం మరియు రక్తపోటును అదుపులో ఉంచడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. అదేవిధంగా, ఇటీవల చాలా ప్రయోజనకరమైన రెడ్ టీ ప్రజాదరణ పొందింది. ఇది కృత్రిమ టీ కాదు. ఇది సహజసిద్ధమైన టీ పొడి.

ఈ రెడ్ టీ (ఫెయిర్ టీ) రెడ్రూయిబస్ అని పిలువబడే ఒక రకమైన టీ నుండి తయారు చేయబడింది. ఈ టీ కొద్దిగా సహజంగా తీపి రుచిగా ఉంటుంది

కెఫిన్ ఉండదు ఈ రెడ్రూయిబస్ టీని సహజంగా పండించవచ్చు. దీనికి ఎలాంటి ఎరువులు, రసాయనిక ఎరువులు వాడరు. అందరూ దీన్ని విరివిగా తాగవచ్చు. టీ ఎందుకు, కాఫీ ఇష్టం లేనివారు, అలవాటు లేనివారు కూడా ఈ టీ తాగవచ్చు. ఎందుకు పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలు కూడా తాగవచ్చు.

యాంటీ ఆక్సిడెంట్ ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది మన శరీరాన్ని అనేక విధాలుగా కాపాడుతుంది. ఈ రెడ్ టీ ఆయిల్ మన శరీరానికి అవసరమయ్యే రెండు ముఖ్యమైన యాంటీఆక్సిడెంట్లు, అస్పాల్టిన్ మరియు నాతోఫాగిన్‌లలో కూడా అధిక మొత్తంలో కనుగొనవచ్చు. ఇది ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షిస్తుంది.

క్యాన్సర్ కొన్ని అధ్యయనాల ప్రకారం, రెడ్ టీ, రెట్రోగ్రేడ్ టీ, కొన్ని క్యాన్సర్లను నివారిస్తుంది. ఈ టీ క్యాన్సర్ కణాలపై దాడి చేసి నాశనం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిసింది.

మరిన్ని ఖనిజాలు ఈ రెడ్రూయిబస్ రెడ్ టీలో మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. మెగ్నీషియం నాడీ వ్యవస్థను రక్షిస్తుంది. కాల్షియం మరియు మాంగనీస్ దంతాలు మరియు ఎముకలను రక్షిస్తాయి. ఈ టీలోని జింక్ జీవక్రియను పెంచుతుంది. ఇందులోని ఐరన్ రక్తం మరియు కండరాలను బలపరుస్తుంది మరియు రక్తంలో ఎక్కువ ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది.

రక్త ప్రసారం రెడ్రూయిబస్ టీలోని పోషకాలు శరీరంలో రక్త ప్రసరణను ప్రేరేపిస్తాయి. ఇందులోని ఎంజైమ్‌లు గుండె సంబంధిత వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. ఈ టీని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు తగ్గుతుంది.

కడుపు సమస్య ఈ టీ కడుపు సంబంధిత సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. జీర్ణ రుగ్మతలను సరిచేస్తుంది. ఈ రెట్రోబస్ టీకి డయేరియాను నయం చేసే శక్తి ఉంది. కడుపు సంబంధిత అలర్జీలను సరిచేస్తుంది.

అల్జీమర్స్ ఈ రెట్రోబస్ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్ మరియు మినరల్స్ స్మృతి అని కూడా పిలువబడే అల్జీమర్స్ వ్యాధిని నయం చేస్తాయి.

ప్రశాంతమైన నిద్ర రెడ్ టీ (రెడ్ టీ) అని పిలువబడే రెట్రోరుయిబస్ టీ ప్రశాంతమైన గాఢ నిద్రను ప్రేరేపిస్తుంది. నాడీ వ్యవస్థను శాంతపరచడం వల్ల సహజంగా ప్రశాంతమైన నిద్ర వస్తుంది.

# మధుమేహ వ్యాధిగ్రస్తులు పుట్టగొడుగులు తింటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి?




పట్టణ జీవితంలో అందరూ ఆరోగ్యవంతమైన జీవనం వైపు పరుగులు తీస్తున్నారు. ఇంటింటికీ మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతోంది. మధుమేహం, రక్తపోటు చాలా సాధారణ వ్యాధులుగా మారాయని వైద్యులు చెబుతున్నారు. రక్తపోటు మాదిరిగానే మధుమేహం కూడా దీర్ఘకాలిక మరియు ప్రాణాంతకమైన ఆరోగ్య సమస్య. మనిషిని చాలా ఇబ్బంది పెడుతుంది. దీని కోసం మీరు చాలా మాత్రలు, ఆహారం మార్పులు మొదలైన వాటితో రావచ్చు. కానీ కొన్ని సహజ ఆహారాలు కూడా మధుమేహాన్ని అదుపులో ఉంచుతాయి.

మధుమేహాన్ని నియంత్రించే అద్భుతమైన గుణాలు తెల్ల పుట్టగొడుగుల్లో ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. ఎందుకంటే ఈ తెల్ల పుట్టగొడుగులో తక్కువ మొత్తంలో కార్బోహైడ్రేట్లు మరియు చక్కెర ఉంటాయి. ఇందులో యాంటీ డయాబెటిక్ గుణాలు కూడా ఉన్నాయి.

ఫంక్షనల్ ఫుడ్స్ జర్నల్‌లో ఇటీవలి అధ్యయనం ప్రకారం, తెల్ల పుట్టగొడుగులను తినడం ప్రోబయోటిక్ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. ఇది పేగులోని సూక్ష్మజీవుల కార్యకలాపాలను మెరుగుపరుస్తుంది. ఇది కాలేయం ద్వారా స్రవించే గ్లూకోజ్ స్థాయిని కూడా నియంత్రిస్తుంది. ఇతర ఆహార పదార్థాలతో పోలిస్తే ఇది బెటర్ అని చెప్పొచ్చు.

ఎలుకలపై అధ్యయనం ఎలుకలకు తెల్లటి పుట్టగొడుగులను ఇచ్చినప్పుడు, వాటి గొట్స్‌లోని మైక్రోబయోటా షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్‌లను ఉత్పత్తి చేస్తుంది. అంటే, సక్సినేట్ నుండి ప్రొపియోనేట్‌గా మార్చడం కనుగొనబడింది.

మరొక అధ్యయనం పుట్టగొడుగులు మరియు ఇతర విటమిన్-రిచ్ ఫుడ్స్ వంటి కూరగాయలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం గర్భధారణ మధుమేహం నుండి రక్షించడంలో సహాయపడుతుందని తేలింది. ఈ గర్భధారణ మధుమేహం ప్రపంచవ్యాప్తంగా 14% గర్భాలను ప్రభావితం చేస్తుంది మరియు తల్లులు మరియు శిశువులను ప్రభావితం చేస్తుంది.

ఈ తెల్ల పుట్టగొడుగులో విటమిన్ బి లోపం ఉన్న వృద్ధులలో మానసిక పనితీరు మరియు చిత్తవైకల్యం నుండి కాపాడుతుందని కనుగొనబడింది. అదేవిధంగా, మధుమేహ వ్యాధిగ్రస్తులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి మెట్‌ఫార్మిన్ తీసుకుంటారు. కానీ బదులుగా ఈ తెల్ల పుట్టగొడుగులు మీ చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడంలో మీకు సహాయపడతాయి.

పుట్టగొడుగులు ఆరోగ్యకరం పుట్టగొడుగులు మరియు శిలీంధ్రాలు ఈ విశ్వంలో వందల జాతులలో కనిపిస్తాయి. మీకు అవసరమైన ఆరోగ్యకరమైన పుట్టగొడుగులను ఎంచుకోవడం మరియు ఉపయోగించడం చాలా కష్టం. కానీ ఈ పుట్టగొడుగులలో అనేక పోషకాలు మరియు ప్రయోజనాలు ఉన్నాయి.

మధుమేహ వ్యాధిగ్రస్తులకు పుట్టగొడుగులు ఉత్తమ ఆహారం మధుమేహ వ్యాధిగ్రస్తులకు పుట్టగొడుగులు ఉత్తమ ఆహారం. ఎందుకంటే ఇందులో అవసరమైన పోషకాలు మరియు తక్కువ కేలరీలు ఉంటాయి. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు పుట్టగొడుగులను విరివిగా తీసుకోవచ్చు. ఇది తక్కువ కేలరీలు మరియు చక్కెరను జోడిస్తుంది.

గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది తెల్ల పుట్టగొడుగుల్లో కేలరీలు తక్కువగా ఉండటం వల్ల శరీరం బరువు పెరగదు. ఇది గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది. కొవ్వు ధమనులను అడ్డుకోదు. ఈ పుట్టగొడుగుల్లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా ఉన్నాయి.

తక్కువ గ్లైసెమిక్ సూచిక పుట్టగొడుగులలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. మరియు ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారు దీన్ని విరివిగా ఉపయోగించవచ్చు. ఈ తెల్ల పుట్టగొడుగు తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. విటమిన్ బి మరియు పాలీశాకరైడ్స్ వంటి పోషకాలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు అదనపు పోషణను అందిస్తాయి. రక్తంలో చక్కెర మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది. ఇందులోని యాంటీ బయోటిక్ లక్షణాలు ఆహారానికి రుచిని అందిస్తాయి. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆహారంలో పుట్టగొడుగులను చేర్చుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చు.

# పోలవరం ప్రాజెక్టుపై సంపూర్ణ సమీక్ష

**అమరావతి:** ఏపీకి జీవనాడిగా పోలవరం ప్రాజెక్ట్‌ని పేర్కొనాలి. ఇది బహుళార్థక సాధక ప్రాజెక్ట్. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయితే ఏపీకి సాగు నీటికి ఇబ్బంది ఉండదు అటువంటి పోలవరం ప్రాజెక్ట్ విషయంలో ఎన్నో ఆటంకాలు అవరోధాలు ఆటంకాలు అనుమానాలు. ఇలా చాలా చోటు చేసుకుంటున్నాయి. పోలవరం ప్రాజెక్ట్ విషయం తీసుకుంటే ఎనభయ్యేళ్ళ కల. 1940 దశకంలో పురుడు పోసుకున్న ఆలోచన.ఈ రోజున కూడా సాకారం కాలేదు అంటే పోలవరం విషయంలో ఎక్కడ దోషం ఉంది ఎక్కడ పాపం ఉంది అన్నది ఎవరికీ అర్థం కావడంలేదు. పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు తగ్గిస్తున్నారు అని చాలా కాలంగా ప్రచారం సాగుతోంది. ఎత్తు తగ్గిస్తే పోలవరం బహుళార్థక సాధక ప్రాజెక్ట్ కానే కాదు. అదే టైం లో దాని మీద ఏపీ పెట్టుకున్న ఆశలు నెరవేరవు. అది జీవనాడి కూడా కాదు.

ఈ విషయంలో అందరి కంటే ముందే మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ఈ డౌట్ ని లేవనెత్తారు. అయితే నాడు ఈ విషయమే కొత్తగా అనిపించి ఎవరూ పట్టిచుకోలేదు. అయితే ఆ తరువాత వరసబెట్టి ఇదే విషయం మీద చర్చ సాగుతూ వస్తోంది. రీసెంట్ గా చూసుకుంటే వైఎస్సార్ ఆత్మ మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు కూడా ఈ విషయంలో జగన్ కి లేఖ రాశారు.పోలవరం ఎత్తు తగ్గించడం నిజం అయితే అంతకంటే ఆంధ్రులకు ద్రోహం చేసే విషయం ఉండదని కటువుగానే మాట్లాడారు. నిజంగా పోలవరం ఎత్తు తగ్గిస్తున్నారా ఈ విషయంలో ప్రభుత్వం చెబుతున్నదేంటి కేంద్రం ఆలోచనలు ఏంటి కేంద్రం వత్తిడికి ఏపీ తలొగ్గుతోందా అన్నదే చర్చనీయాంశంగా ఉంది.పోలవరం విషయానికి వస్తే ప్రస్తుతం దాని ఎత్తు 41.15 మీటర్లకే పరిమితం చేస్తున్నట్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అసెంబ్లీలో చెప్పారు. ఇది తొలి దశ మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు ఇక పోలవరం పూర్తిగా 45.7 మీటర్ల వెడల్పు వరకూ కడతామని జగన్ స్పష్టం చేశారు. ఇక పోలవరం విషయంలో తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని ఆయన అన్నారు. పోలవరంలో ప్రవహించే ప్రతీ నీటి బొట్టూ వైఎస్సార్ పేరుతోనే ఉంటుందని ఆయన కష్టం ఆయన కలల ఫలితమే పోలవరం అన్నారు. పోలవరం విషయంలో చంద్రబాబు అబద్ధాలు తప్ప చేసింది ఏమీ లేదని జగన్ దుయ్యబెట్టారు. పోలవరం ప్రాజెక్ట్ ని చంద్రబాబు అనాలోచిత నిర్ణయాలతో ఏమీ కాకుండా చేశారని నిందించారు. తాము అధికారంలోకి వచ్చాక ఒక్కోటి నిర్మాణం చేసుకుంటూ వస్తున్నామని జగన్ అన్నారు.

పోలవరం విషయంలో వైఎస్సార్ కలను నెరవేర్చి పూర్తి చేసేది తామే అని ఆయన అన్నారు. నిర్వాసితులకు ఒక్కొక్కరికీ పది లక్షల నష్టపరిహారం చెల్లిస్తామని జగన్ చెప్పారు. ఇదిలా ఉండగా పోలవరం విషయంలో కేంద్రం కూడా ఇదే సమయంలో ఒక ప్రకటన చేయడం విశేషం. కేంద్ర జలవనరుల శాఖ సహాయ మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ కూడా పోలవరం ఎత్తు 41.15 మీటర్లు మాత్రమే అని చెప్పడం విశేషం. ఇదంతా తొలిదశలో సహాయం పునరావాసం పనులు పూర్తి అయినంతవరకే అని అన్నారు.నిజానికి 2023 ఫిబ్రవరి నాటికే ఈ పునరావాసం పూర్తి కావాలని ఆయన అంటూ మార్చి అయినా జాప్యం అవుతోందని వైసీపీ ఎంపీ భీశెట్టి సత్యవతి అడిగిన ప్రశ్నకు వివరణ ఇచ్చారు. అంటే పోలవరం ప్రాజెక్ట్ విషయంలో ఇప్పటిదాకా ప్రభుత్వం కేవలం 11677 మంది నిర్వాసితులకే సహాయం పునరావాసం కల్పించిందని కేంద్రం అంటోంది.



అయితే దానికి రెట్టింపు నిర్వాసితులు ఉన్నారు. మరో వైపు పోలవరం ప్రాజెక్ట్ అంచనాల విషయంలో కేంద్రం ఓకే చెప్పడం లేదు. 55 వేల కోట్ల రూపాయల పై చిలుకు మొత్తం ఖర్చు అవుతుందంటే కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడం లేదు. ఇంకో వైపు పోలవరం ప్రాజెక్ట్ కో ఇరిగేషన్ కాంపోనెంట్ కంటే కూడా పునరావాసం ఖర్చు అధికంగా ఉంటుంది. దాదాపుగా 33 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది.ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు అంటే కేంద్రం నిధులు ఇస్తే తప్ప కుదిరేది కాదు ఏపీ సర్కార్ అది పెట్టుకోవడం అసాధ్యం. మరి వయా మీడియాగా పోలవరం పునరాసం ఖర్చుని తగ్గించుకోవాలంటే ఎత్తుని తగ్గించడమే మార్గం అని భావిస్తే మాత్రం 41.15 మీటర్ల వద్దనే ఈ ప్రాజెక్ట్ ఆగిపోతుంది. దీని మీదనే తెలుగుదేశం సహా విపక్షాలు అంతా ధ్వజమెత్తుతున్నాయి.అయితే చూడబోతే అసెంబ్లీలో జగన్ చెప్పినదీ కేంద్రం చెప్పినదీ ఒక్కలాగానే ఉంది. ఇది తొలి దశ అంటున్నారు. కానీ మలి దశ ఉంటే అది 45.7 మీటర్ల ఎత్తు రియల్ డిజైన్ ప్రకారం పూర్తి చేస్తేనే పోలవరానికి సార్థకత అంటున్నారు. ఏది ఏమైనా పోలవరం చుట్టూ ఎత్తులు పై ఎత్తులు అలా సాగిపోతున్నాయి. మరి ఇందులో నిజమెంత జరిగేది ఎంత అసలు పోలవరం ఎత్తు విషయంలో ఎత్తులు ఎవరికి వ్యూహాలు ఎవరివి అన్నది తెలియాలంటే కాలానికే వదిలేయాలి.

## రోగులు 5 జి సేవలను వినియోగించుకోవాలి



**పార్వతీపురం: (బెలగాం), (విశాఖ సమాచారమ్):** 108,104 వాహనాలలో ప్రస్తుతం 2జీ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ సేవలు ప్రజలకు మరింత వేగవతం చేయడానికి 5జీ సేవలకు అప్ గ్రేడ్ చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాల మేనేజర్ ఎస్. మన్మధనాయుడు పర్యవేక్షణలో గురువారం 5జీ సేవలను పార్వతీపురం మన్యం జిల్లాలో గల 104, 108 వాహనాలన్నింటికి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ విధానం వల్ల ఈ 108, 104 వాహనాలు ఎక్కడ ఉన్నాయో, ఎంత వేగంతో వెళ్తున్నాయనేది తెలుస్తుంది. భవిష్యత్ లో 108 వాహనం కోసం ఫోన్ చేసిన వారి మొబైల్ నెంబరుకు ఈ లింక్ ను పంపించడం జరుగుతుంది. దీని వలన వారికి ఆ వాహనం ఎంత సమయంలో వస్తోంది, ఎక్కడ వుందనే విషయ నేరుగా తెలుసుకోవచ్చు. ఈ కార్యక్రమం లో జిపిఎస్ టెక్నీషియన్ వెంకటేష్, ఓఈ ప్రశాంత్, గిరిబాబు, దుర్గాప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## నగర మేయర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కటక్ మేయర్ దంపతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని కటక్ మేయర్ సుభాష్ చంద్ర సింగ్ దంపతులు జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆమె ఛాంబర్లో గురువారం కలిశారు. ఈ సందర్భంగా నగర మేయర్ జివిఎంసి చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, ప్రాజెక్టులు తెలియజేశారు. జివిఎంసి ఆర్థిక వ్యవస్థ, బడ్జెట్, భూగర్భ మురికి నీటి వ్యవస్థ, తాగునీరు, సోలార్ ప్రాజెక్టులు, వీధి దీపాల నిర్వహణ, పారిశుద్ధ్యం, కాపులప్పాడ లోని జిందాల్ విద్యుత్ ప్రాజెక్టు, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, కమాండ్ కంట్రోల్ సెంటర్, రోడ్లు డ్రైనేజీ నిర్వహణ, అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్, ముఖ్యంగా సచివాలయం, వాలంటరీలు వ్యవస్థని తదితర అంశాలను కటక్ మేయర్ కు వివరించారు.

అనంతరం నగర మేయర్ కటక్ మేయర్ ను సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

## మైనార్టీలకు నూతన ప్రోత్సాహకాలు ప్రకటించిన మంత్రిత్వశాఖ

**విజయవాడ, (పీఐబీ):** మైనారిటీలు సహా సమాజంలోని ఆర్థికంగా బలహీన, తక్కువ ప్రాధాన్యత కలిగిన వర్గాలతో పాటు ప్రతి వర్గం సంక్షేమం, అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోంది. నైపుణ్యాభివృద్ధి & వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ, సామాజిక న్యాయం & సాధికారత మంత్రిత్వ శాఖ, జౌళి మంత్రిత్వ శాఖ, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, మహిళ & శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా వివిధ సంక్షేమ పథకాలను అందిస్తోంది.

నోటిఫై చేసిన మైనారిటీ వర్గాల సామాజిక-ఆర్థిక, విద్యా సాధికారత కోసం వివిధ ఉపకార వేతనాలు, ఫెలోషిప్ పథకాలు సహా పలు పథకాలను కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా అమలు చేస్తోంది.

I నుంచి VIII తరగతులకు ప్రి-మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకాన్ని 2022-23 నుంచి నిలిపివేయడం జరిగింది. విద్యా హక్కు (ఆటీఈ) చట్టం-2009 ప్రతి చిన్నారికి ఉచిత & నిర్బంధ ప్రాథమిక విద్య (1 నుంచి VIII తరగతులు) అందిస్తుంది. ఇతర కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు అమలు చేసే ఈ తరహా ఉపకార వేతన పథకాలతో ఈ పథకాన్ని సమన్వయం చేయడం కోసం సవరణ కూడా చేశారు.

యూజీసీ, సీఎస్ఐఆర్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (జేఆర్ఎఫ్) పథకం అన్ని వర్గాల విద్యార్థులకు అందుబాటులో ఉంది. అంతేకాదు, సామాజిక న్యాయం %డ% సాధికారత మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న షెడ్యూల్డ్ కులాలు, ఓబీసీల జాతీయ ఫెలోషిప్ పథకాలు, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న షెడ్యూల్డ్ తెగల జాతీయ ఫెలోషిప్ పథకం కిందకు మైనారిటీ వర్గాల విద్యార్థులు కూడా వస్తారు. ఉన్నత విద్య కోసం అందిస్తున్న వివిధ ఫెలోషిప్ పథకాలపై మౌలానా అజాద్ నేషనల్ ఫెలోషిప్ (ఎంఏఎన్ఎఫ్) పథకం ప్రభావం పడుతున్న కారణంగా, 2022-23 నుంచి ఎంఏఎన్ఎఫ్ పథకాన్ని నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి స్మృతి జుబిన్ ఇరానీ ఈరోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారాన్ని అందించారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణపై నేడు హోంమంత్రి సమీక్ష

**విజయవాడ, (పీఐబీ):** శుక్రవారం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన శుక్రవారం బెంగళూరు (కర్ణాటక)లో 'మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు జాతీయ భద్రత' ప్రాంతీయ సదస్సు జరగనున్నది. సమావేశంలో 5 దక్షిణాది రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు పాల్గొంటారు.స్వాధీనం చేసుకున్న రూ.1,235 కోట్ల విలువ చేసే 9,298 కిలోల మాదక ద్రవ్యాల ధ్వంసం చేయడానికి ఏర్పాటైన కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి పాల్గొంటారు.

సమావేశంలో సముద్ర మార్గం ద్వారా జరుగుతున్న మాదకద్రవ్యాల అక్రమ రవాణా అరికట్టేందుకు అమలు చేయాల్సిన చర్యలు, అక్రమ రవాణా పూర్తిగా నిలిచిపోయేలా చూసేందుకు మాదకద్రవ్యాల స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకోవడం, రాష్ట్ర, కేంద్ర మాదకద్రవ్యాల చట్ట అమలు సంస్థల మధ్య నిరంతర సమన్వయం/ సహకారం సాధించి సమిష్టి అవగాహన కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం లాంటి ముఖ్యమైన అంశాలు చర్చకు రానున్నాయి.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల రహిత భారతాన్ని రూపొందించడానికి మాదకద్రవ్యాల రవాణా అరికట్టేందుకు కఠిన చర్యలు అమలు చేస్తోంది.

అజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా 2022 జూన్ 01 నుంచి 75 రోజుల వ్యవధిలో 75,000 కిలోల మాదకద్రవ్యాలను నాశనం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు, అయితే, అధికారులు లక్ష్యాన్ని అధిగమించి 2022 జూన్ 1 నాటికి 5,94,620 కిలోల మాదకద్రవ్యాలను అధికారులు ధ్వంసం చేశారు.స్వాధీనం చేసుకున్న మొత్తం డ్రగ్స్ లో రూ.3,138 కోట్ల విలువైన 1,29,363 కిలోల మాదకద్రవ్యాలను ఎన్ సీబీ ధ్వంసం చేసింది.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు అన్ని నార్కోటిక్స్ ఏజెన్సీల సంస్థాగత నిర్మాణం, సాధికారత, సమన్వయాన్ని బలోపేతం చేయడం, మాదకద్రవ్యాల రవాణాపై అరికట్టడానికి సమగ్ర అవగాహన కల్పించడం అనే త్రిముఖ వ్యూహం కేంద్ర హోంశాఖ పర్యవేక్షణలో అమలు జరుగుతోంది.

మాదకద్రవ్యాల స్మగ్లింగ్ సమస్య కేంద్రానికి లేదా రాష్ట్రానికి సంబంధించిన సమస్య కాదని, జాతీయ సమస్య అని ప్రభుత్వం గుర్తించింది. సమస్యను ఎదుర్కోవడానికి జరిగే ప్రయత్నాలు కూడా జాతీయంగా, సమిష్టిగా అమలు జరగాల్సి ఉంటుంది. మాదకద్రవ్యాల సమస్యను సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని రాష్ట్రాలు క్రమం తప్పకుండా జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి ఎన్కోఆర్డ్ సమావేశాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

మాదకద్రవ్యాల అణచివేతకు జరుగుతున్న కార్యక్రమాల అమలులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం, నల్లమందు పండించే ప్రాంతాలను గుర్తించి నియంత్రించేందుకు డ్రోన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, శాటిలైట్ మ్యాపింగ్ వాడకాన్ని ఉపయోగించాల్సి ఉంటుంది. మాదకద్రవ్యాల కేసులో దాని మూలం నుంచి గమ్యస్థానం వరకు క్షుణ్ణంగా దర్యాప్తు చేసి దాని మొత్తం వ్యవస్థ నాశనం చేయాలని అధికారులు నిర్ణయించారు.

## కెజీబీవీల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ



**విజయనగరం:** కస్తూర్భాగాంధీ బాలికా విద్యాలయాల్లో 6, 11వ తరగతుల్లో ప్రవేశం కోసం, 7, 8, 9 తరగతుల్లో మిగిలిన ఖాళీ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 26 కస్తూర్భాగాంధీ విద్యాలయాల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గానూ ఆన్లైన్లో దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 27 నుంచి ఏప్రిల్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నామని తెలిపారు. అనాథలు, డ్రాపౌట్స్ ( బడి మానేసిన వారు) పేద, ఎస్.సి, ఎస్.టి, బీసీ, మై నారిటీ, బి.పి.ఎల్ బాలికలు మాత్రమే దర ఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ దరఖాస్తును హెచ్ టీటీపీఎస్://ఏపీకేజీబీవీ. ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఐఎన్ సైట్ ద్వారా పొందవచ్చు నన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని తెలిపారు. ఫలితాలను సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చుని, ఈ ప్రవేశాలకు సంబంధించిన సందేహాలు ఉంటే ఏమైనా ఉంటే, 9000204925 నంబర్ కు సంప్రదించాలని కోరారు.

## ఆధ్యాత్మికవేత్త రాజశేఖర్‌కు ఘనసత్కారం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కళాభారతి ఆడిటోరియంలో సాయి ప్రియరాగ ప్రభ సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గిరిజాశంకర్ పాత్రో కార్యదర్శి సూర్యప్రభల సారథ్యంలో దశమ వార్షికోత్సవం ఘనంగా జరిగింది ఈసందర్భంగా మహానగర విశాఖలో ఆధ్యాత్మికంగా సాంస్కృతికపరంగా సామాజికపరంగా సమాజానికి నిస్వార్థమైన సేవలు అందిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ని సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జిఎస్ఎన్ రాజుగారి చేతుల మీదుగా ఘనంగా సత్కరించి సన్మాన పత్రాన్ని అందజేశారు విశాఖ సాంస్కృతిక రంగ ప్రముఖులు వంకాయల సన్యాసిరాజు కొణతాలరాజు సహచర సన్మాన గ్రహీతలు తిరుమలరావు మెలోడీ సత్యనారాయణ ఉమాప్రియ జగదాంబ తదితరులు నగరానికి చెందిన పలు సాంస్కృతిక సంస్థల అధినేతలు కళాభిమానులు పాల్గొన్నారు.

## నేషనల్ సింగిల్ విండో సిస్టమ్ (ఎన్ ఎస్ డబ్ల్యూఎస్) ద్వారా ఆటోమేటెడ్టెస్టింగ్ స్టేషన్లు, రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీల ఏర్పాటు కోసం రిజిస్ట్రేషన్సర్టిఫికేట్ మంజూరుకు దరఖాస్తు

**విజయవాడ, (పీఐబీ):** ప్రైవేట్ పెట్టుబడిదారులకు సులభతర వ్యాపారాన్ని ప్రోత్సహించేందుకు రోడ్డు రవాణా , రహదారుల మంత్రిత్వ శాఖ నేషనల్ సింగిల్ విండో సిస్టమ్ (ఎన్ ఎస్ డబ్ల్యూఎస్ ) ద్వారా ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు , రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ మంజూరు కోసం దరఖాస్తును సులభతరం చేసింది.

ప్రస్తుతం 18 రాష్ట్రాలు వీ-వీఎంపీ కోసం దరఖాస్తుల ఆమోదానికి ఎన్ ఎస్ డబ్ల్యూఎస్ లో నమోదై ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, చండీగఢ్, ఢిల్లీ, గోవా, గుజరాత్, హర్యానా, జార?ండ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఎన్ ఎస్ డబ్ల్యూఎస్ లో ఉన్నాయి.

17 రాష్ట్రాల్లో రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీస్ కోసం 79 మంది ఇన్వెస్టర్ల నుంచి ప్రభుత్వానికి దరఖాస్తులు రాగా, వాటిలో 48 దరఖాస్తులను రాష్ట్రాలు ఆమోదించాయి.

రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీల వివరాలు , వాటి ద్వారా స్క్రాప్ చేయబడ్డ వాహనాల సంఖ్య అనుబంధంలో ఇవ్వబడ్డాయి.

వాలంటరీ వెహికల్-ఫ్లీట్ ఆధునీకరణ కార్యక్రమం (వి-విఎంపి) లేదా వెహికల్ స్క్రాపింగ్ పాలసీని అమలు చేయడానికి, ప్రభుత్వం ఈ క్రింది చర్యలు తీసుకుంది:

(1) రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీ (ఆర్ వి ఎస్ ఎఫ్ ) ఏర్పాటు కోసం 23.09.2021 నాటి జిఎస్ఆర్ నోటిఫికేషన్ 653 (ఇ) మోటారు వాహనాల (వాహన స్క్రాపింగ్ ఫెసిలిటీ రిజిస్ట్రేషన్ , విధులు) నిబంధనలు, 2021 ను అందిస్తుంది. ఈ నోటిఫికేషన్ 2021 సెప్టెంబర్ 25 నుంచి అమలు లోకి వచ్చింది.

(2) 23.09.2021 నాటి జిఎస్ఆర్ నోటిఫికేషన్ 652 (ఇ) ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ల గుర్తింపు, నిబంధన, నియంత్రణను అందిస్తుంది. ఈ నోటిఫికేషన్ 2021 సెప్టెంబర్ 25 నుంచి అమలు లోకి వచ్చింది.

(3) 04.10.2021 నాటి జిఎస్ఆర్ నోటిఫికేషన్ 714 (ఇ) ను రిజిస్ట్రేషన్ ఫీజు, ఫిట్నెస్ టెస్టింగ్ ఫీజు , వాహనాల ఫిట్ నెస్ సర్టిఫికేషన్ ఫీజును పెంచడానికి ఉద్దేశించారు. ఈ నోటిఫికేషన్ 2022 ఏప్రిల్ 1 నుంచి అమలు లోకి వచ్చింది.

05.10.2021 నాటి జిఎస్ఆర్ నోటిఫికేషన్ 720 (ఇ) "సర్టిఫికేట్ ఆఫ్ డిపాజిట్" సమర్పించకుండా రిజిస్టర్ చేసిన వాహనానికి మోటారు వాహన పన్నులో రాయితీని అందిస్తుంది. ఈ నోటిఫికేషన్ 2022 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది.

05.04.2022 నాటి జిఎస్ఆర్ నోటిఫికేషన్ 272(ఇ) ప్రకారం, సెంట్రల్ మోటార్ వెహికల్ రూల్స్ 1989 లోని రూల్ 175 ప్రకారం రిజిస్టర్ చేయబడిన ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ద్వారా మాత్రమే కింది విధంగా మోటారు వాహనాలను తప్పనిసరిగా ఫిట్ చేయాలి.

(i) 01 ఏప్రిల్ 2023 నుండి అమలులోకి వచ్చే హెవీ గూడ్స్ వెహికల్స్/హెవీ ప్యాసింజర్ మోటార్ వెహికల్స్ కొరకు.

(ii) మీడియం గూడ్స్ వెహికల్స్/ మీడియం ప్యాసింజర్ మోటార్ వెహికల్స్ ,లైట్ మోటార్ వెహికల్స్ (ట్రాన్స్ పోర్ట్ ) కోసం 01 జూన్ 2024 నుండి.

(6) 13.09.2022 నాటి జిఎస్ఆర్ నోటిఫికేషన్ 695 (ఇ) ను 23.09.2021 నాటి జిఎస్ఆర్ 653 (ఇ) లో ప్రచురించిన మోటారు వాహనాల (వాహన స్క్రాపింగ్ ఫెసిలిటీ కి సంబంధించిన రిజిస్ట్రేషన్ ,విధులు) నిబంధనల సవరణకు ఉద్దేశించారు.

(7) 31.10.2022 నాటి జిఎస్ఆర్ నోటిఫికేషన్ 797 (ఇ) 23.09.2021 నాటి జిఎస్ఆర్ 652 (ఇ) ద్వారా ప్రచురించిన "ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ల గుర్తింపు, రెగ్యులేషన్ , నియంత్రణ" నిబంధనలలో సవరణలు చేస్తుంది.

(8) జిఎస్ఆర్ నోటిఫికేషన్ 29(ఇ) 16.01.2023 ప్రకారం కేంద్ర, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు, వాటి శాఖలు, స్థానిక ప్రభుత్వం (మునిసిపల్ కార్పొరేషన్లు లేదా మున్సిపాలిటీలు లేదా పంచాయతీలు), పిఎస్ యు లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ఉన్న ఇతర స్వయంప్రతిపత్తి సంస్థలకు చెందిన వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ను పదిహేనేళ్లు దాటిన తర్వాత పునరుద్ధరించకూడదు.

వెహికల్-ఫ్లీట్ ఆధునీకరణ కార్యక్రమం అమలును వేగవంతం చేయడానికి, ఆర్థిక మంత్రిత్వ శాఖ కు చెందిన వ్యయ విభాగం 'మూలధన పెట్టుబడుల కోసం రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం 2022-23' కోసం కొనసాగుతున్న పథకంలో రాష్ట్రాలకు రూ .2000 కోట్ల ప్రోత్సాహకాన్ని చేర్చింది. 'స్కీమ్ ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ 2023-24' పేరుతో 2023-24లోనూ ఇదే పథకాన్ని కొనసాగించారు. 15 ఏళ్లు పైబడిన పాత ప్రభుత్వ వాహనాలను స్క్రాపింగ్ చేయడం, పాత వాహనాలపై అప్పుల మాఫీ, పాత వాహనాలను స్క్రాపింగ్ చేయడానికి వ్యక్తులకు పన్ను రాయితీలు కల్పించడం, ఆటోమేటెడ్ వెహికల్ టెస్టింగ్ సౌకర్యాల ఏర్పాటుకు ఈ పథకంలో రూ.3000 కోట్లు కేటాయించారు.

## ప్రతి ఒక్కరూ దైవారాధన చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం దుప్పితూరు గ్రామంలో శ్రీ పద్మశాలి వంశీయుల ఇలవేల్పు సుదీర్ఘ చరిత్ర కలిగిన శ్రీ భావన ఋషి ఈశ్వర ఆలయంలో శ్రీ భావన ఋషి బద్రావతిదేవిల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక ప్రసంగంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వీ రాజశేఖర్ పాల్గొని ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పరమాత్ముని చేత ఆవిష్కరించబడినటువంటి ఈ సృష్టిలో జీవిస్తున్న జీవులందరూ దైవారాధన చేయాలని అన్నారు శరణాగతి భావంతో ఎవరైతే దైవాన్ని ప్రార్థిస్తారో వారికి దైవానుగ్రహం తప్పకుండా కలుగుతుందని తెలిపారు ప్రవచనకర్తను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జే శ్రీనివాసరావు పద్మశాలి సంఘం ప్రతినిధులు ఏ వసంతరావు కొప్పల రామ్ కుమార్ ఏ హేమలత ఆలయ కమిటీ ప్రతినిధి ఎం సూరిఅప్పారావు కమిటీ సభ్యులు పరిసర ప్రాంత వాసులు పాల్గొన్నారు.

# నక్కపల్లిలో ఘనంగా సేవ్ జర్నలిజం డే

## నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన




**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమం లో భాగంగా పాయకరావుపేట ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా ప్రెస్ క్లబ్ లా ఆధ్వర్యంలో నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా సుబ్బి రామిరెడ్డి కళ్యాణమండపం వద్ద జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టాలని కోరుతూ ప్రదర్శన నిర్వహించడంతోపాటు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఆచంట రామకృష్ణ, బి. శ్రీనివాస్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు కుందూరు రానా, సేనాపతి లోవ రాజు ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆందోళన చేపట్టారు. ఆర్ఎస్ శివకు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి మృతికి పాయకరావుపేట ప్రెస్ క్లబ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ లు సంయుక్తంగా సభ్యులు సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కోరాడచంద్రరావు ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు బి.సత్యనారాయణ లు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి, జర్నలిస్టుల భద్రత చట్టం అమలు చేయాలి, పత్రికా స్వేచ్ఛను కాపాడి పత్రిక రంగ అస్తిత్వాన్ని పరిరక్షించాలి. పాత్రికేయుల వృత్తి వేతన భద్రత హక్కులను రక్షించాలి, ఆంధ్రప్రదేశ్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అక్రిడిటేషన్లు హెల్త్ ఇన్సూరెన్స్ జర్నలిస్ట్ సంక్షేమ నిధి పథకాలు అమలు చేయాలి వీటిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. నక్కపల్లి లో 26 మంది పాత్రికేయులకు పట్టాలు ఇచ్చిన ఇండ్ల స్థలాలను తక్షణమే అప్ప చెప్పాలని ,లేని ఎడల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ,రిలే దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో APUWj ఏపీఎంజేఏ, జిల్లా, ప్రెస్ క్లబ్ సంఘ నాయకులు గెట్టం వెంకటరమణ, వెలగా లోవరాజు, డివి మురళీకృష్ణ, దవర సింగ రాంబాబు, పి. పెంటయ్య, రమేష్ ,టీవీ9 మూర్తి, హాయ్ సత్యనారాయణ, నర్సి హరిబాబు ,కొవిరి వెంకటేశ్వర్లు, బొడ్డు సత్యనారాయణ, పాము సత్యనారాయణ, నవర రమణాచార్యులు, సాక్షి గణేష్ , వెలగా ప్రసాద్ ,తూము కామేశ్వరరావు లతోపాటు గొర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో జర్నలిస్టుల ధర్నా




**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు పిలుపుమేరకు. APUWJ రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమం లో భాగంగా గురువారం చింతపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. చింతపల్లి పాత బస్టాండ్ నుంచి హనుమాన్ జంక్షన్ కూడలి వరకు నిరసన ర్యాలీ చేసి అనంతరము. జర్నలిస్టుల సమస్యలపై చింతపల్లి ఎమ్మార్వో ఎస్ ఎల్ వి. ప్రసాద్ కి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి మృతికి చింతపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా యూనియన్ లీడర్ సబితి వనరాజు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి, జర్నలిస్టుల భద్రత చట్టం అమలు చేయాలి, పత్రికా స్వేచ్ఛను కాపాడి పత్రిక రంగ అస్తిత్వాన్ని పరిరక్షించాలి. పాత్రికేయుల వృత్తి వేతన భద్రత హక్కులను రక్షించాలి, ఆంధ్రప్రదేశ్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అక్రిడిటేషన్లు హెల్త్ ఇన్సూరెన్స్ జర్నలిస్ట్ సంక్షేమ నిధి పథకాలు అమలు చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్. దేశెట్టి సతీష్. గౌరవ అధ్యక్షుడు. సబితి వనరాజు.ఉపాధ్యక్షుడు సాయం రమణ. మరియు చింతపల్లి. గూడెం ప్రెస్ క్లబ్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లో రక్త హీనత లేకుండా చర్యలు తీసుకోవాలి




**పార్వతీపురం,సీతానగరం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులు, చిన్న పిల్లల్లో రక్తహీనత నివారణ దిశగా వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన పణుకుపేట, కాసాపేట గ్రామాల్లో పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. విద్యార్థులకు రక్తహీనత, అందుకు గల కారణాలను, వాటి లక్షణాలు, నివారణ చర్యలపై క్షుణ్ణంగా వివరించి అవగాహన కల్పించారు. రక్తహీనత నివారణకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు, పౌష్టికాహారం ఆవశ్యకతను వివరించారు. అదేవిధంగా పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు ఐరన్ మాత్రలను వేయించారు.

అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్య స్థితిని పర్యవేక్షించి సంబంధిత రికార్డులను పరిశీలించారు. దగ్గరుండి పిల్లల బరువును పరిశీలించారు. పిల్లలకు క్రమం తప్పకుండా వారానికి రెండుసార్లు ఐరన్ సిరప్ లను ఇవ్వాలని సిబ్బందికి సూచించారు.

అనంతరం కాసాపేట లో హెల్త్ వెల్నెస్ కేంద్రాన్ని సందర్శించి ఓ పి రికార్డులు, మందులను పరిశీలించారు. అక్కడ గర్భిణీల ఆరోగ్య పర్యవేక్షణ చేశారు. గ్రామ ఆరోగ్య పారిశుధ్య , పోషకాహార కమిటీల సమావేశాలను ప్రతి నెలా తప్పకుండా నిర్వహించాలని , ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా డి ఐ ఒ జగన్మోహనరావు వైద్య సిబ్బందికి సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.రామకృష్ణ , సి హెచ్ ఈశ్వరరావు సూపర్ వైజర్ జయగౌడ్ , వైద్య సిబ్బంది శైలజ, శ్రీదేవి ,ఆశాకర్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యస్వామి ఆలయం సందర్శించిన నాగపంచమి సీరియల్ బృందం






సింగరాయపాలెం సుబ్రహ్మణ్యస్వామి ఆలయాన్ని నాగపంచమి సీరియల్ బృందం సందర్శించింది.నాగదేవతగా పాములను కొలిచే మనిషి, ఆ పామును చూడగానే విష సర్పంగా భావించి చంపేయడానికి సిద్ధమవుతాడు. పగబట్టిన పాము, మనిషి మధ్య బంధం చూపుతూ ఎన్నో కథలు చాలామందికి తెలుసు. సైన్స్ , అసలు పాములు పగబట్టవని , అదంతా ఉత్తిదే అని కొట్టి పడేస్తే, నమ్మకాలు మాత్రం అబ్బే, పాములు పగబడతాయి, తమకు అనుభవాలున్నాయనే వారు కొందరు. పాములకు, మనుషులకు మధ్య ఈ పగ,ప్రతీకారాలేనా ? ఇంకేమీ లేవా ? అని అంటే చాలానే ఉన్నాయి. ఆ బంధాలనే తాము చూపుతామంటూ స్టార్ మా వినూత్నమైన కథనంతో నాగపంచమి సీరియల్‌తో వస్తుంది. పాలు పోసి కాపాడమ్మా అని నిర్మలమైన మనసుతో ప్రార్థిస్తే చాలు తానున్నాననే నాగదేవత కథనంతో తీర్చిదిద్దిన ఈ సీరియల్ స్టార్ మాలో మార్చి 27 నుంచి రాత్రి 8 గంటలకు ప్రసారం కాబోతుంది. ఈ నేపథ్యంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామిగా భక్తుల పూజలనందుకుంటున్న పలు ఆలయాలను సందర్శించే కార్యక్రమం పెట్టుకుంది నాగపంచమి సీరియల్ బృందం. దీనిలో భాగంగా ఉగాది రోజున కృష్ణాజిల్లా, సింగరాయపాలెంలో ఉన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయంను సందర్శించింది ఆ బృందం. సంతానం లేని జంటలకు కొంగుబంగారంగా వెలిగే ఈ దేవాలయాన్ని, పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదిగేందుకు , ఎలాంటి దుష్టశక్తులూ తమ మీద పడకుండా నిత్యం తమను కాపాడతాడని నమ్మకం. ఆ నమ్మకంతోనే ఈ ప్రాంత భక్తులు వల్లీదేవ సమేత సుబ్రహ్మణ్యేశ్వరుడిని దర్శించుకుంటుంటారు. ఈ దేవాలయాన్ని దర్శించి, భక్తులతో ముచ్చటించిన నాగపంచమి బృందం, ఈ నెల 27 నుంచి స్టార్‌మా లో ఈ సీరియల్ ప్రసారం కానుందని, గతంలో ఎన్నడూ చూడని నాగదేవత కథతో ఇది ప్రసారం కానుందని వెల్లడించింది. స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించిన ఈ బృందం మరో రెండు రోజుల పాటు వివిధ ప్రాంతాల్లోని ప్రముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాలను సందర్శిస్తుంది.

# పాత భవనం కుప్పకూలి ముగ్గురు మృత్యువాత పడడం దురదృష్టకరం

## కుటుంబానికి సానుభూతి తెలిపిన నగర మేయర్





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పాత భవనం కూలి ముగ్గురు మృత్యువాత పడటం దురదృష్టకరమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆమె నాలుగవ జోన్ పరిధి రామజోగిపేటలో మూడు అంతస్తుల భవనం కూలిన విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవనం కూలిన సంఘటనలో ముగ్గురు మృత్యువాత పడ్డారని, మరో ఐదుగురుకి కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. సంఘటన స్థలంలో చనిపోయిన వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ ఇది ఎంతో బాధాకరమైన విషయమని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆ కుటుంబాన్ని జివిఎంసి తరపున ఆదుకుంటామని తెలిపారు. ఈ భవనం దాదాపు 40 సంవత్సరాలు క్రితం నిర్మించినదని రెండు రోజులు కురుస్తున్న భారీ వర్షాలకు భవనం కుప్పకూలి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారని తెలిపారు. ప్రమాదం స్థలంలో ఎస్టిఆర్ఎఫ్ 25 మందితో కూడిన బృందం సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టిందని, చుట్టుపక్కల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా డబ్రీస్ తొలగించాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. నాలుగవ జోన్ పరిధి పురాతన నగరం కావున చాలావరకు పురాతన భవనాలు ఉన్నాయని వాటన్నిటినీ పరిశీలించి ప్రమాదం వాటిల్లే భవనాలను ఆయా ఇంటి యజమానులతో మాట్లాడి వారిని ఖాళీ చేయించే ప్రయత్నం చేయాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబుకు సూచించారు.

అనంతరం కమిషనర్ పి రాజాబాబు మాట్లాడుతూ ఇటువంటి సంఘటన జరగడం దురదృష్టకరమని జివిఎంసి యంత్రాంగం సహాయక చర్యలు వెంటనే ప్రారంభించిందని తెలిపారు. నగరంలో ఉన్న పురాతన భవనాలను గుర్తించి ఒక నివేదిక ఇవ్వాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పురాతన భవనాలను ఆ భవన యజమానులతో మాట్లాడి వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని లేదా జివిఎంసి కి తెలియజేసిన ఎడల జివిఎంసి తొలగించే ప్రక్రియ చేపడుతుందని తెలిపారు. ప్రమాదపు అంచులలో ఉన్న భవనాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా భవన వ్యర్థాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆ కుటుంబాలని ఆదుకుంటామన్నారు. కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.


మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల

వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 26-03-2023, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :

9393949345, 8074541283


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488